ప్రజాశక్తి
గురువారం 5 సెప్టెంబర్ 2024 8+8 పేజీలు





ప్రకాశం బాపట్ల

అన్ని పంటలకూ..

తీవ్ర నష్టం



వరద నీటిలోనే ఉన్న పొలాలు

- దెబ్బతిన్న రహదారులు
- వరదనీటి నుంచి బయటపడుతున్న లంక గ్రామాలు
- లంక గ్రామాల్లో కొనసాగుతున్న సహాయ కార్యక్రమాలు
- వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన మంత్రులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రకాశం బ్యారేజి వద్ద నుంచి దిగువకు కష్ణానదీ ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో జాపట్ల జిల్లాలోని లంకగ్రామాలు జలదిగ్బంధనం నుంచి బయటపడుతున్నాయి. వరదల కారణంగా జిల్లాలోని అన్ని రకాల పంటలకు తీవ్రనష్టం వాటిల్లింది. వరద ప్రభావిత ప్రాంతాలయిన వేమూరు, రేపల్లే నియోజకవర్గాల్లో వరి, అరటి, పసుపు. కంద, తమలపాకుల తోటలకు నష్టం వాటిల్లింది. లోతట్టు ప్రాంతాల్లోని వరి పైరు చాలా రోజులుగా నీటిలో ఉండిపోవడంతో నష్టం తప్పదని రైతులు భావిస్తున్నారు. తిరిగి నాట్లు వేయాలన్నా కూడా నారు దొరకని పరిస్థితి ఉంది. దీంతో తిరిగి వరి సాగు చేయడం ఇప్పట్లో సాధ్యపడేలా లేదు.

వరద నీరు తగ్గి రహదారులు బయటపడటంతో అధికారులు బోట్లను నిలిపివేసి.. ట్రాక్టర్ల ద్వారా లంక గ్రామాలకు ఆహారం, మంచినీరు అందించే చర్యలు చేపట్టారు. వరద కారణంగా గ్రామాలకు దారి తీసే రోడ్లు



వరద బాధితులతో మాట్లాడుతున్న మంత్రులు గొట్టిపాటి, అనగాని

అన్ని పూర్తిగా దెబ్బతిన్నాయి. నివాసాలు అన్ని మట్టి, ఇసుకతో నిండిపోయి కనిపించాయి. లంక గ్రామాల వారు అత్యధికులు వరద సమయంలో తమ ఇళ్లలోనే మిద్దెలపై ఉండిపోయారు. వరదనీరు తగ్గడంతో ఇళ్లు బాగుచేసుకునే పనుల్లో పడ్డారు. అయితే అంటువ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో అధికారులు ఇతర ప్రాంతాల నుంచి పారిశుధ్య సిబ్బందిని రప్పించి గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టారు. వైద్యసిబ్బందిని పంపి శిబిరాలు నిర్వహిస్తున్నారు.

వరద విపత్తుతో నీట మునిగిన లంక గ్రామాల పశువులకు దాణా లేకుండా పోయింది. జల దిగ్బంధంతో చిక్కుకున్న పశువులను కాపాడుకోవడానికి పశు పోషకులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రూ.15 లక్షల విలువైన 95 మెట్రిక్ టన్నుల సంపూర్ణ మిశ్రమ దాణా పంపిణీకి చర్యలు చేపట్టారు. పశువుల ▶ 3లో

అధైర్యపడొద్దు..అండగా ఉంటాం..

- చిట్టచివరి బాధితుడి వరకు సాయం అందిస్తాం
- రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

విజయవాడ వరద బాధితులకు ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మూడు రోజులుగా మంత్రి స్వామి విజయవాడలోని వరద బాధితులకు అండగా నిలుస్తూ అక్కడే ఉన్నారు. విజయవాడలోని జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీలో అక్కడ వరద బాధితులను పరామర్శించి.. వారికి ప్రభుత్వపరంగా అందాల్సినవన్నీ పంపించే పనిలో ఉన్నారు. అదేవిధంగా మంత్రులు, శాసనసభ్యులతో కలిసి అక్కడ పర్యవేక్షించారు. ప్రభుత్వ బందాలతో మాట్లాడి అక్కడ అపార్ట్‌మెంట్లో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు చేర్పించే విధంగా మంత్రి స్వామి పనిచేస్తు న్నారు. ట్రాక్టర్లో, జెసిబిలో వెళ్లి బాధితులని పరామర్శిస్తున్నారు.



వరద ప్రాంతాల్లో పర్యటిస్తున్న మంత్రి స్వామి

నేడు వరద ప్రాంతాల్లో సిఎం చంద్రబాబు పర్యటన ▲ 8లో

చినగంజాం మత్స్యకారులు క్షేమం ▲ 8లో

కుడి కాల్వకు పూర్తిస్థాయిలో సాగర్ నీరివ్వాలి ▶ 7లో



ఒంగోలులో విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

వరద బాధితులను ఆదుకోవాలి

- సిపిఎం జిల్లా కమిటీ పిలుపు
- ఒంగోలులో విరాళాల సేకరణ

▲ 8లో

చదువులో రాణించాలి : ఎస్ఐ

ప్రజాశక్తి-మార్కాపురం

విద్యార్థులు చెడుకు దూరంగా ఉండాలని, ఉన్నత స్థాయి లక్ష్యంగా చదువుల్లో రాణించాలని మార్కాపురం పట్టణ ఎస్ఐ ఎం.సైదుబాబు సూచించారు. స్థానిక శ్రీసాధన జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ సైదుబాబు మాట్లాడారు. విద్యార్థి దశలో అనేక చెడుకు దగ్గరయ్యే అవకాశం ఉందన్నారు. చెడుకు దగ్గరైతే మాత్రం జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోలేమన్నారు. చెడుతో నష్టమే కానీ ప్రయోజనం ఉండదన్నారు. మీపై దేశం భవిష్యత్ ఆధారపడి ఉందన్నారు. డ్రగ్స్, ర్యాగింగ్, గంజాయి వంటి వాటితో ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయో వివరించారు. సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని, దాంతో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. నేరాలకు పాల్పడితే జరిగే పరిణామాలను వివరించారు.

CHANGE OF NAME

I,AMANA RAJA.D S/o.Late D.VEERASWAMY Resideng at D.No.30/211-4, Malkapatnam, Machilipatnam,Krishna District,Andhra Pradesh. Have changed my name from **AMANA RAJA.D(Old Name) to DOVARI AMMANNA RAJA(New Name)** Here after my name is know as **DOVARI AMMANNA RAJA** As per affidavit Dated - 04.09.2024 Before Public Notary,Ongole.

CHANGE OF NAME

I, **JYOTI RAMVILLAS MANTRI** (Old Name), D/o. **RAMVILLAS RATANLAL MANTRI**, Resident of D.No.8-331, Gorantla 2nd Floor, MM Donka, Ongole Town & Mandal, Prakasam Dt- 523001, Andhra Pradesh., I have changed my name from **JYOTI RAMVILLAS MANTRI** to **JYOTI RANDER** (New Name), W/o. **RAMAVTAR RANDER**, as per affidavit dated 03-09-2024 before public Notary, ONGOLE.

BEFORE THE HON'BLE CHIT REGISTRAR AT ONGOLE

A.R.C.41 OF 2024

Between
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt.Ltd., Ongole .... Plaintiff
AND
Siram. Vinay Kumar & Others.... Defendants
To
OPP-2:-. Mrs.Siram.Neeraja, W/O Venkata Ratnakar, Aged about 40 years, D.No: 12-4-14(3), Mutyala Peta, Perala Post, Chirala Md, Prakasam Dist. Pin:523157.
OPP-3:- Mr.Siram. Venkata Ratnakar, S/O Mohana Krishna, Aged about 40 years, D.No: 12-4-14(3), Mutyalapeta, Perala Post, Chirala Md, Prakasam Dist. Pin:523157.
OPP-4:- Mr.Thatha. Srinivasulu, S/o Koteswara Rao, Aged about 50 years, D.No:4-157, Vasavi Nagar, Devangapuri, Jandrapeta Post, Chirala, Prakasam (Dist). Pin:523165.

NOTICE

Please take notice that the plaintiff instituted the above suit for recovery of a sum of Rs. 5,28,004/- with subsequent interest and costs and the matter stands posted to 20-09-2024 at 10.30 AM for your appearance on that day you may appear personally before the Honourable Registrar, Ongole, at 10.30 AM failing which the suit will be heard and determined in your absence exparty as per law.

**(BY REGISTRAR ORDER)
M/S DHANALAKSHMI SRINIVASAN CHIT FUNDS (ANDHRA) PVT. LTD., ONGOLE.
Rep. Branch Manager/Foreman**

BEFORE THE HON'BLE CHIT REGISTRAR AT ONGOLE

A.R.C.33 OF 2024

Between:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Ongole .....Plaintiff
AND
Gandikota Yanadhi Rao &Others ....Defendants

OPP-4:-
Dasari Rama Krishna
S/o: D.Sankar, Aged about 42 years,
Occ: M/s Sri Sai Vyshnavi Medicals Sri Krishna Nagar Pernamitta Post, S.N. Padu Mdl, Prakasam Dist.
D.No: 46-139-1333, Sri Krishna Nagar, Opp: Mahalakshmi Kalyanamandapam, Pernamitta, S.N Padu Md, Prakasam Dist. Pin Code: 523225

NOTICE

Please take notice that the plaintiff instituted the above suit for recovery of a sum of Rs. 2,45,814/- with subsequent interest and costs and the matter stands posted to 20-09-2024 at 10.30 A.M for your appearance on that day you may appear personally before the Honourable Registrar, Ongole, at 10.30 AM failing which the suit will be heard and determined in your absence exparty as per law

**(BY REGISTRAR ORDER)
M/S DHANALAKSHMI SRINIVASAN CHIT FUNDS (ANDHRA) PVT. LTD., ONGOLE.
Rep. Branch Manager/Foreman**

BEFORE THE HON'BLE CHIT REGISTRAR AT ONGOLE

A.R.C.58 OF 2024

Between:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Ongole.....Plaintiff
And
Daggubati Srinivasa Rao & Others ....Defendants

To
OPP-1:- Daggubati Srinivasa Rao, S/o Anjaiah, Aged about 58 years, Occ: Dairy Chilli and Processing, M/s. Swathi Dairy N.H16, Rajupalem Vi, Martur Md, Prakasam Dist. 523001, D.No:4- 135/A, Yagnasala Peta, Karamchedu post, Prakasam Dist. 523168,Ph.No.9290917889.

NOTICE

Please take notice that the plaintiff instituted the above suit for recovery of a sum of Rs. 9,86,725/- with subsequent interest and costs and the matter stands posted to 20-09-2024 at 10.30 A.M for your appearance on that day you may appear personally before the Honourable Registrar, Ongole, at 10.30 AM failing which the suit will be heard and determined in your absence exparty as per law.

**(BY REGISTRAR ORDER)
M/S DHANALAKSHMI SRINIVASAN CHIT FUNDS (ANDHRA) PVT. LTD., ONGOLE.
Rep. Branch Manager/Foreman.**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 620/2021

గురక పెద్దవెంకటరెడ్డి అలియాస్ వెంకటరెడ్డి ..వాది
వర్సస్
పోతిరెడ్డి మహేశ్వరరెడ్డి ..ప్రతివాది
టు,
<u>ప్రతివాది చిరునామా</u>
పోతిరెడ్డి మహేశ్వరరెడ్డి తండ్రి రంగారెడ్డి,
నివాసం: పాపినేనిపల్లి గ్రామం,
అర్ధవీడు మండలం,ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలోని వాది దావా ప్లయింటు పరిహారం రాగోరి నీపై పై కోర్టులో వాయిదా దాఖలు చేసి యున్నాడు. సదరు దావాలో నీవు పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 06-09-2024 వ తేదీ యున్నది. నీవు వాయిదా రోజు ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా గానీ, లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 04-09-2024 ఇట్లు
శ్రీ భూతపాటి ఐజక్,
వాది తరపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్

CHANGE OF NAME

I, **KAMBAM MALATHI** Wife of No: **14660434X**, Rank: **NK**, Name: **JUTURI BALA CHANDRA,** resident of H.No: 35-1-178, Kesavaswamypeta, Near Sivalayam, Ongole -523001, Prakasam District, Andhra Pradesh. **have changed my name from KAMBAM MALATHI** to **JUTURI MALATHI** As per affidavit dated 04-09-2024 before public Notary, Ongole.

BEFORE THE HON'BLE CHIT REGISTRAR AT ONGOLE

A.R.C.35 OF 2024

Between:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Ongole .....Plaintiff
AND
Siram.Neeraja & Others....... Defendants
To
OPP-1:- Siram. Neeraja, W/o S. Venkata Ratnakar, Aged about 40 years, Occ: Cloth & Ready Made, Sai Trends D.No.14-19-126, R.R Road Chirala Post, Prakasam Dist. 523155, D.No. 12-4-143 Mutyala peta, Perala Chirala, Prakasam Dist. 523157, Ph. No. 8309244795
OPP-2:-Siram Venkata Ratnakar, S/o S.Mohana Krishna, Aged about 40 years, Occ: Cloth & Ready Made, Prop: Shri Jwala 13-5-13/3 Revinue ward, Gantavari Veedhi Chirala Post, Prakasam Dist 523155,D.No. 12-4-143 Mutyala peta, Perala Chirala, Prakasam Dist. 523157,Ph.No. 8309244795
OPP-5:- Kuppala Madhavi, W/o K.Sridhar, Aged about 39 years, Occ:Packing Boxes Industries, Prop: Navya Packers, D.No.21-7-13 (1), GBC Road, Opp: Perala Vegetable Market, Perala Post, Chirala Md, Prakasam Dist. 523157, Ph. No. 9247734020

NOTICE

Please take notice that the plaintiff instituted the above suit for recovery of a sum of Rs. 5,11,930/- with subsequent interest and costs and the matter stands posted to 20-09-2024 at 10.30 A.M for your appearance on that day you may appear personally before the Honourable Registrar, Ongole, at 10.30 AM failing which the suit will be heard anddetermined in your absence exparty as per law.

**(BY REGISTRAR ORDER)
M/S DHANALAKSHMI SRINIVASAN CHIT FUNDS (ANDHRA) PVT. LTD., ONGOLE.
Rep. Branch Manager/Foreman**

మహారాజ శ్రీ చీరాల సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

AS. No 4/2023

Between :
శబరి మెమోరియల్ ఎరుకుల కమిటీ,ఆదివాసుల ఎయిడెడ్ రెసిడెన్షియల్ హై స్కూల్, ఆదినారాయణపురం. Rep by : కరస్పాండెంట్ శ్రీమతి నరసారాణి .... అప్లికెంట్
V/s
దేవరకొండ రామారావు మరియు వగైరాలు .... రెస్పాండెంట్స్

To
చవట రాజయ్య **(R2)**
S/o చవట రెడ్డియ్య, హిందువు 54 సంవత్సరాలు,ILTD ఉద్యోగి,
R/o ఆదివాసుల ఎయిడెడ్ రెసిడెన్సీయల్ హైస్కూల్ ఎదురు ఆదినారాయణపురం,ఈపురుపాలెం గ్రామం, చీరాల మండలం.
చవట సుధాకర్ **(R3)**
S/o రెడ్డియ్య హిందువు,53 సంవత్సరాలు, వ్యాపారం. R/o RTC గ్యారేజి ఎదురు ఆదినారాయణపురం,ఈపురుపాలెం గ్రామం, చీరాల మండలం.

పై తెలిపిన నెంబర్ అప్పీల్ కేసులో 2,3 రెస్పాండెంట్స్ అయినా మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీగౌరవనీయులైన కోర్టు వారి ఉత్తర్వులతో ఈ నోటీసును జారీ చేయుటం అయినది. మీరు ది : 19-9-2024వ తేది ఉదయం 10:30 నిముషములకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానింపబడునని తెలియపరచడమైనది.

వాయిదా : 19-9-2024
చీరాల. ఇట్లు
మోపూరు తారక రామారావు,
బిఏ, ఎల్ఎల్బి,
అప్లికేంట్ తరపు న్యాయవాది, చీరాల.
Cell : 9848442805

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

కారంచేడు మండలం కారంచేడు గ్రామ నివాసి పేర్లి ప్రసాద్ S/o అంద్రేసు అనే నేను నాకు సంబంధించిన స్థలానికి చెందిన 405/2003 నెంబర్ గల ఒరిజినల్ దస్తావేజు ను ది 31-08-2024 న కారంచేడు నుండి చీరాల పోవుటకు బస్సులో ప్రయాణించేటప్పుడు పోయినవి. వాటికోసం ఎంత వెతికిననూ కనిపించలేదు .కావున ఎవరికైనా దొరికిన యెడల క్రింది మా చిరునామాకు తెలియ పరచవలసినదిగా ప్రార్థన

ఇట్లు
పేర్లి ప్రసాద్ S/o అంద్రేసు
కారంచేడు గ్రామం,
కారంచేడు మండలం బాపట్ల జిల్లా
సెల్: 9885749765

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 590/2023

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, కంభం బ్రాంచి రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్ కంభం గ్రామం .. వాది
వర్సస్
గోపు శ్రీనివాస రెడ్డి చనిపోతే ఆయన వారసులు
1. గోపు మహాలక్ష్మమ్మ మరియు ఒకరు ..ప్రతివాదులు
టు,
<u>1వ ప్రతివాది చిరునామా</u>
(D1)గోపు మహాలక్ష్మమ్మ
భర్త చిన్న వెంకట సుబ్బారెడ్డి,
చిన్న ఓబినేని పల్లి గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావా నందు నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ 05-09-24 న ఉదయం గం. 10:30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 05-09-2024
స్థలం : గిద్దలూరు **ఇట్లు**
పిడతల రాజశేఖర్ రెడ్డి,
పిటిషనర్ / వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు
సెల్ నెం : **9948897433**

<u>**పత్రికా ప్రకటన**</u>

అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.A.No: 211/23
IN
E.P.No: 71/15
IN
O.S No: 19/14

Between:
అద్దంకి వెంకట మల్లికార్జునరావు
.. పిటిషనర్ / డి.హెచ్.ఆర్
V/s
కాటసాని రాజనారాయణరెడ్డి
.... రెస్పాండెంట్ / జె.డి.ఆర్

To
కాటసాని రాజనారాయణరెడ్డి
తండ్రి వెంకటసుబ్బారెడ్డి, డోర్ నెం : 130,
వీధి నెంబర్ 700.సాయినగర్ అద్దంకి,
అద్దంకి మండలం, బాపట్ల జిల్లా.

పై నెంబరు EP లోని DHR ఇందలి JDR పై అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఉన్న EP 32/13 IN O.S 39/13రులో డిపాజిట్ పైకము పై నంబర్ E.P లోనికి బదిలీ చేయ మని కోరి పిటిషను దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తంతే 16-10-2024 దికి వాయిదా గా ఉన్నది. కావున నీకేమైనా ఆక్షేపణలో ఉన్న ఎడల మీరు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని పై తేదిన ఉదయం 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపు కొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానం చేయబడునని ఇందుమూలకముగా తెలియ జేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

అద్దంకి **ఇట్లు**
తేది :04-09-2024 **వెలగపూడి సుబ్రహ్మణ్యం**
బి.ఏ,.బి.ఎల్,.
పిటిషనరు తరుపు అడ్వకేట్,
అద్దంకి

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 604/2019

దేవకీ వెంకట రంగయ్య ..వాది
వర్సస్
కనుమర్లపూడి సుధీర్ బాబు ..ప్రతివాది
టు,
<u>ప్రతివాది చిరునామా</u>
కనుమర్లపూడి సుధీర్ బాబుతండ్రి లేట్ శివ రావు,
వయస్సు 46 సంవత్సరాలు,
నివాసం : మొగిలి బాల సుబ్రహ్మణ్యం (ఇంటి యజమాని),
2వ అంతస్థు, జీవీ రమణయ్య వీధి,
మగ్బుల్ భాషా హాస్పిటల్ దగ్గర,
మార్కాపురం టౌన్, మార్కాపురం మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది దావా ప్లయింటు పరిహారం రాగోరి నీపై పై కోర్టులో వాయిదా దాఖలు చేసి యున్నాడు. సదరు దావాలో నీవు పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 09-09-2024 వ తేదీ యున్నది. నీవు వాయిదా రోజు ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా గానీ, లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 04-09-2024 ఇట్లు
శ్రీ భూతపాటి ఐజక్,
పాపుతోటి లావణ్య,
వాది తరపు న్యాయవాదులు,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ : **8639368889**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 753/2022

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, గలిజేరుగుళ్ల బ్రాంచి రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్ గలిజేరుగుళ్ల గ్రామం .. వాది
వర్సస్
బండి వెంకట రమణారెడ్డి చనిపోతే ఆయన వారసులు
1. బండి వెంకట రెడ్డి మరియు ఇతరులు .. ప్రతివాదులు
టు,
ప్రతివాదులందరి చిరునామా
(బండి వెంకట రమణారెడ్డి చనిపోతే ఆయన వారసులు)
<u>1వ ప్రతివాది చిరునామా</u>
బండి వెంకట రెడ్డి తండ్రి లేట్ బాల క్రిష్ణారెడ్డి,
మదనపుల్లల చెరువు గ్రామం, బెస్తవారిపేట మండలం,ప్రకాశం జిల్లా.

(బండి చెన్నకేశవ రెడ్డి గ్యారంటర్ చనిపోతే అతని వారసులు)
<u>2వ ప్రతివాది చిరునామా</u>
బండి ఉమా దేవి భర్త లేట్ చెన్న కేశవరెడ్డి,
మదనపుల్లల చెరువు గ్రామం, బెస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.
<u>3వ ప్రతివాది చిరునామా</u>
బండి చంద్ర మోహన్ రెడ్డి తండ్రి లేట్ చెన్న కేశవరెడ్డి,మదనపుల్లల చెరువు గ్రామం, బెస్తవారిపేట మండలం,ప్రకాశం జిల్లా.
<u>4వ ప్రతివాది చిరునామా</u>
బండి చంద్ర కళ తండ్రి లేట్ చెన్న కేశవరెడ్డి,
మదనపుల్లల చెరువు గ్రామం, బెస్తవారిపేట మండలం,ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో వాది మీకు కోర్టు నుండి సమన్లు పంపిన తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావా నందు మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ 05-09-24 న ఉదయం గం. 10:30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 05-09-2024
స్థలం : గిద్దలూరు **ఇట్లు**
పిడతల రాజశేఖర్ రెడ్డి,
పిటిషనర్ / వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు
సెల్ : **9948897433**

ప్రజాశక్తి
గురువారం 5 సెప్టెంబరు 2024

డొక్కా సీతమ్మ స్ఫూర్తితో అన్నదానం

- 50 రోజులుగా నిరాటంకంగా కొనసాగుతున్న వైనం
- సహకరిస్తున్న దాతలు, పేదల కృతజ్ఞతలు
- ప్రతిరోజూ 200 మంది వరకు భోజనం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అన్ని దానాలలో అన్నదానం మిన్న. ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో ఓ వ్యక్తి ఉచిత అన్నదానానికి నడుం బిగించాడు. గత 50 రోజులుగా ఉచిత ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాడు. అతని సంకల్పానికి దాతలు సైతం ముందుకొచ్చి చేయూతనిచ్చి సహకరిస్తున్నారు. ఓ పూట కడుపు నిండిన పేద ప్రజలు అతనికి కృతజ్ఞతలు చెబుతున్నారు. ఒంగోలు నగరంలో 50 రోజులుగా నిరాటంకంగా కొనసాగుతున్న ఉచిత అన్నదాన కార్యక్రమంపై ప్రజాశక్తి ప్రత్యేక కథనం..

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయం, డొక్కా సీతమ్మ స్ఫూర్తితో జనసేన పార్టీ ప్రచార కమిటీ జిల్లా కోఆర్డినేటర్ జడ బాల నాగేంద్ర యాదవ్ ఉచిత అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గత 50 రోజులుగా ఒంగోలు లాయర్‌పేటలోని కార్యాలయం వద్ద నిత్యం 100 నుంచి 200 మందికి రుచికరమైన ఆహారాన్ని అందిస్తున్నారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 12.30 నుంచి 2 గంటల వరకు ఉచిత అన్నదాన కార్యక్రమం కొనసాగుతోంది. అన్నం, పప్పు, స్వీటు, ఒక పచ్చడి, ఓ ఫ్రై, సాంబారు, పెరుగును అందిస్తున్నారు. అన్నదాన కార్యక్రమంలో నిత్యం 15 మంది వాలంటీర్లు పాల్గొంటున్నారు. ఒంగోలు నగరంలోని నెల్లూరు బస్టాండ్, ఆర్టీసి బస్టాండ్‌లోని పేద ప్రజలకు వాలంటీర్లు అన్నదానం చేస్తున్నారు.



భోజనం వడ్డిస్తున్న దాతలు

సహకరిస్తున్న దాతలు

డొక్కా సీతమ్మ స్ఫూర్తితో చేపట్టిన అన్నదాన కార్యక్రమానికి దాతలు సహకరిస్తున్నారు. జడ బాల నాగేంద్ర యాదవ్ తనకు ఉన్న పరిచయాలతో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. దాతలు అన్నదాన కార్యక్రమ నిర్వహణ చూసి అధిక మొత్తంలో విరాళాలు అందజేస్తున్నారు.

10 రోజులుగా తింటున్నా

- కుంచా ఆంజనేయులు, పూల వ్యాపారి, ఒంగోలు

ఉచిత అన్నదాన కార్యక్రమంలో గత 10 రోజులుగా భోజనం తింటున్నా. రుచికరమైన వేడి వేడి ఆహార పదార్థాలను అందిస్తున్నారు. వికలాంగుడనైన తనకు మొదటగా భోజనం పెడుతున్నారు. ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని భవిష్యత్తులో కొనసాగించాలి.

అన్నం చాలా బాగుంది

- మహంకాళి శివ కుమారి, కందులూరు

ఉచిత అన్నదాన కార్యక్రమంలో అందిస్తున్న అన్నం, కూరగాలు చాలా బాగున్నాయి. ఒంగోలు మండలం కందులూరు స్వగ్రామం. మా అమ్మాయి ఇంటికి వచ్చినప్పుడు ఇక్కడ అన్నం తింటున్నా. పేదల ఆకలి తీరుస్తున్న నిర్వాహకులకు కృతజ్ఞతలు చెబుతున్నా.

పేదలకు సేవ చేయటం ఆనందంగా ఉంది

- పార్శ కోటయ్య, నిర్వాహకుడు



ఉచిత అన్నదాన కార్యక్రమంలో పేదలకు సేవ చేయటం చాలా ఆనందంగా ఉంది. జడ బాలనాగేంద్ర యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని చెప్పిన వెంటనే ఆనందంగా ఒప్పుకొని విధులు నిర్వహిస్తున్నా. రోజుకి 100 నుంచి 200 మందికి అన్నదానం చేస్తున్నాం.

భవిష్యత్తులో కార్యక్రమాన్ని కొనసాగిస్తా

- జడ బాలనాగేంద్ర యాదవ్, నిర్వాహకుడు



ఎన్ని ఆటంకాలు వచ్చినా ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిరాటంకంగా కొనసాగిస్తా. ఉచిత అన్నదాన కార్యక్రమానికి నా స్నేహితులు, సన్నిహితులు, దాతలు సహకరిస్తున్నారు. వారందరికీ కృతజ్ఞతలు చెపుతున్నా. కార్యక్రమంలో పాల్గొంటున్న వారికి అభినందనలు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జనార్ధన్

అధికారులు సమన్వయంతో పని చేయండి

అధికారులకు ఒంగోలు ఎమ్మెల్యే ఆదేశం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

వర్షాల నేపథ్యంలో ఒంగోలు నగరంలో సమన్వయంతో పనిచేయాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు అధికారులను ఆదేశించారు. టిడిపి కార్యాలయంలో బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, పబ్లిక్ హెల్త్ అధికారులు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనార్ధనరావు మాట్లాడుతూ వచ్చే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని అందరూ సమన్వయంతో కలిసి పని చేయాలని కోరారు. ఒంగోలు కార్పోరేషన్‌లో పారిశుధ్య నిర్వహణను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో ఒంగోలు మేయర్ గంగాడ సుజాత ,కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, కార్పొరేటర్లు దాచర్ల రమణయ్య, అంబూరి శ్రీనివాసరావు, గుట్లపల్లి మస్తానమ్మ, టి.రవితేజ తదితరులు పాల్గొన్నారు.

హమాలీ ముఠా కార్మికులకు

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు సుబ్బారావు

ప్రజాశక్తి -గిద్దలూరు రూరల్

హమాలీ ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిద్దలూరులో స్థానిక సిఐటియు కార్యాలయం నందు ఏ శ్రీకాంత్, ఓ.రమేష్‌ల అధ్యక్షతన మార్బుల్, టైల్స్, పిఓపి, నాపరాళ్ళు ముఠా కార్మికుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ పట్టణాలలో ఉన్న హమాలీ కార్మికులకు భవన నిర్మాణ కార్మికుల తరహాలో హమాలీ ముఠా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా, పెన్షన్ ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.ఆవులయ్య మాట్లాడుతూ గిద్దలూరు పట్టణంలో దాదాపు 500 మంది హమాలీ కార్మికులు ఉన్నారని, వీరందరికీ కార్మిక శాఖ ద్వారా గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పనుల నిమిత్తం అడ్డాల మీదకు వచ్చినప్పుడు వారికి షెడ్డు లాంటివి ఏర్పాటు చేయాలని, మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. హమాలీల సంక్షేమ బోర్డు ఏర్పాటుకై కార్మికులందరూ ఐక్యం కావాలని, హమాలీ కార్మిక సమస్యలపై ఈనెల 10వ తేదీన గిద్దలూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో హమాలీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో మార్బుల్, టైల్స్, పిఓపి, నాపరాళ్ళు, ముఠా కార్మికులు ఏ.రామయ్య, ఎస్.మస్తాన్, బి.రామయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాలం సుబ్బారావు

అన్ని పంటలకూ తీవ్ర నష్టం

(మొదటిపేజీ తరువాయి)

అత్యవసర ఔషధాల కోసం రూ.2 లక్షల విలువైన ఔషధాలు లంక గ్రామాలలోకి పంపారు. మొబైల్ పశు వైద్యశాలను లంక గ్రామాలలో పశువులకు అందుబాటులో ఉంచారు.

కాగా వరద ఉధృతికి దెబ్బతిన్న కొల్లూరు మండలంలోని పెసర్లంక గ్రామంలో జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి, జిల్లా ప్రత్యేక అధికారి శేషగిరిబాబు బుధవారం పర్యటించారు. అరవింద వారధి వద్ద మూడు రోజుల క్రితం నది కట్టకు పడిన గండిని పరిశీలించారు. వారధిపై నిలిచిన చెత్తను జేసీబీల ద్వారా తొలగింపు ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పెసర్లంక గ్రామం ప్రధాన రహదారి దెబ్బ తినడంతో మరమ్మత్తు పనులను పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. లంక గ్రామంలోని ఇళ్లలోకి వెళ్లి వరద తాకిడికి దెబ్బతిన్న వస్తువులను పరిశీలించారు.

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ బాపట్ల జిల్లాలోని ముంపు గ్రామాల్లో పర్యటించారు. రేపల్లె మండలంలోని మైనేనివారిపాలెం, మోర్తడ, చట్రగడ్డ గ్రామాల్లో ఉన్న రొయ్యల చెరువులను ఇరువురు మంత్రులు పరిశీలించారు. వరదలకు రొయ్యల చెరువులు ఎలా దెబ్బతిన్నాయో స్థానికంగా ఉన్న రైతులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రులు హామీ ఇచ్చారు. జిల్లాలో వరదలకు దెబ్బతిన్న పంట నష్టాన్ని అంచనా వేసి ముఖ్యమంత్రి చంద్రబాబుకు నివేదిక సమర్పిస్తామని తెలిపారు. తద్వారా నష్టపోయిన అన్నదాతలకు పంట నష్టం సాయం చేస్తామన్నారు. ముంపుగ్రామాల్లో ఒకటైన బొబ్బరలంక వాసులు సుమారు 50 కుటుంబాలు ఉంటున్న పునరావాస కేంద్రానికి వెళ్లి మంత్రులు పరిశీలించారు. వారికి అందుతున్న సహాయక చర్యలపై మంత్రులు ఇరువురు అడిగి తెలుసుకున్నారు.

ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

ప్రజాశక్తి - మద్దిపాడు

బిల్లులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై శివరామయ్య తెలిపారు. రెండు టిప్పర్లు, ఒక ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకొని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

పొదిలి నగర పంచాయతీ కమిషనర్‌గా శ్రీనివాసరావు

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి నగర పంచాయతీ కమిషనర్‌గా పి. శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ మారుతి రావు, ఎఒ భూపాల్ రెడ్డి, సురేంద్ర, శ్రీకాంత్ రెడ్డి, నగర పంచాయతీ సిబ్బంది కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించి అభినందనల తెలిపారు.



మంచినీళ్ల బాటిల్స్ పంపిణీ చేస్తున్న ఉగ్ర

సాయం అందించడం మన బాధ్యత

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

ప్రజాశక్తి -కనిగిరి

వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కుఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడలోని 41వ డివిజన్ ముంపు ప్రాంతాలకు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర ను ఇన్‌ఛార్జిగా నియమించారు. అందులో భాగంగా డాక్టర్ ఉగ్ర టిడిపి నాయకులతో కలిసి క్షేత్రస్థాయిలో వరద బాధితులను కలిసి ఆహారం, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. బాధితుల నుంచి కష్టాలు, బాధలు అడిగి తెలుసుకున్నారు. ఆహారం, తాగునీరు, వైద్య సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కషి చేస్తుందని బాధితులకు భరోసా కల్పించారు.

తీర్మానాలు లేకుండా పనులు చేస్తే సహించం

ఎంపీడీవోకు సర్పంచుల వినతి

ప్రజాశక్తి-పెద్దారవీడు

సర్పంచులకు తెలియకుండా, తీర్మానాలు లేకుండా పనులు చేపడితే సహించమని వైసీపీ సర్పంచులు అన్నారు. పెద్దారవీడు మండలంలోని 16 మంది వైసీపీ సర్పంచులు బుధవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామంలో సర్పంచ్‌ల తీర్మానాలు లేకుండా అభివృద్ధి పనులు చేయకూడదని సర్పంచులు తెలియజేశారు. వైపాలెం టిడిపి ఇన్‌చార్జి ఎరిక్షన్ బాబు తమ బిల్లులను నిలిపివేయాలని అధికారులపై తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకొచ్చి బిల్లులు చేయకుండా అడ్డుపడుతున్నారని ఫిర్యాదు చేశారు. సర్పంచుల తీర్మానం లేకుండా ఎక్కడైనా బిల్లులు జరిగితే కోరుకునే సమస్య లేదని, అధికారులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటారని తెలియజేశారు. ఎంపీడీవో రాజకుమార్ మాట్లాడుతూ గ్రామాలలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఉన్నత స్థాయి అధికారులతో సర్పంచుల సమస్యలు మాట్లాడతానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అంగిరేకుల ఆదినారాయణ యాదవ్, పొందుకుల వెంకటరెడ్డి, యేర్వ వెంకటేశ్వరరెడ్డి, కొర్ర కీరానాయక్, దుగ్గెం దినేష్, గుండెపోగు రమేష్, తోకల ఆవుయ్య యాదవ్, బలుసుపాటి నాగరాజు, శివకృష్ణారెడ్డి, మూలా రమణారెడ్డి, రామాంజనేయరెడ్డి, బెజవాడ ఆదాం, గుంటూ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న సర్పంచులు

బాధితులకు పూర్తిస్థాయిలో పరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

కృష్ణానది వరదల కారణంగా లంక గ్రామాల్లో పూర్తిగా నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం అన్ని విధాల సహాయం చేసి ఆదుకోవాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు, కె ధనలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భట్టిప్రోలు, కొల్లూరు మండలాల్లో ముంపుకు గురైన వరద బాధితులను బుధవారం పరామర్శించారు. ఓలేరు, పల్లెపాలెం పూర్తిగా వరద నీటిలో చిక్కుకొని వరద తగ్గాక బయటపడింది. ఆయా గ్రామస్తులకు సిఐటియు ఆధ్వర్యంలో పండ్లు, పలహారాలు, బిస్కెట్లు అందజేశారు. స్వచ్ఛంద సంస్థలు మానవతా దృక్పథంతో అందించే సహాయం కంటే పూర్తిస్థాయిలో బాధితులకు ప్రభుత్వం మాత్రమే సహాయ సహకారాలు అందించగలదని అన్నారు. దాతలు అందించే సహకారం బాధితులకు కొంతమేర ఊరట లభిస్తుంది తప్ప పూర్తిస్థాయిలో న్యాయం జరగదని అన్నారు. పూర్తిగా నీటిలో ఇళ్లు మునిగి సామాగ్రి తడిసి పాడైపోయిన బాధితులను, రూ.లక్షలు వెచ్చించి సాగు చేసిన వాణిజ్య పంటల రైతులకు ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న ధరలకు అనుగుణంగా నష్టపరిహారాన్ని అంచనా వేసి ఇవ్వాలని కోరారు. వరద ప్రాంతాల్లో చిక్కుకుపోయిన బాధ్యత కుటుంబాల్లోని ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలకు విధుల్లో మినహాయింపు నివ్వాలని కోరారు. సిఐటియు ఆధ్వర్యంలో ఆయా రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు యూనియన్ ద్వారా సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. లంక గ్రామాల్లో పలువురు బాధితులు, ఆయా ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడి, ఆశ కార్యకర్తలను కలిసి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్, అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రేఖ ఎలిజిబెత్, అధ్యక్షులు ఝాన్సీ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి మనోజ్, సిఐటియు జిల్లా నాయకులు శరత్, సిఐటియు మండల కార్యదర్శి జి సుధాకర్, మండల అధ్యక్షులు బి రమాదేవి పాల్గొన్నారు.


బాధితులకు పండ్లు అందజేస్తున్న సిఐటియు నాయకులు

అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

వరద ముంపుకు గురైన గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు పూర్తిగా నీటిలో మునిగిపోయి రికార్డులతో సహా తడిచిపోయి పాడయ్యాయని, ప్రభుత్వం ఈ కేంద్రాలకు మరమ్మత్తులు చేపట్టే వరకు మినహాయింపు ఇవ్వాలని అంగన్‌వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఝాన్సీ కోరారు. భట్టిప్రోలు, కొల్లూరు మండలాల్లో వరద ముంపుకు గురైన గ్రామాల్లోని అంగన్‌వాడి సెంటర్లను ఆమె బుధవారం పరిశీలించారు. భట్టిప్రోలు మండలం ఓలేరు పల్లెపాలెం లోని అంగన్‌వాడీ కద్రం కృష్ణా నదికి రెండిడుగుల దూరంలోనే ఉండటదని, నీటిలో పూర్తిగా మునిగిపోయి బురదతో నిండిపోయిందని అన్నారు. నీటి ఉధృతికి దెబ్బతిందని అన్నారు. ప్రభుత్వం వీటిని శుభ్రపరచి మరమ్మత్తులు పూర్తి చేసేవరకు ఈ కేంద్రాలకు, పిల్లలకు మినహాయింపు నిచ్చి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి ఎలిజిబెత్‌రేఖ, సిఐటియు మండల అధ్యక్షురాలు మందలపాటి రమాదేవి, ఓలేరు, పల్లెపాలెం అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. వేటపాలెం ప్రాజెక్ట్ నుండి అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ పంపించిన బిస్కెట్లు, అరటికాయలు, కూరగాయలను పల్లిపాలెం, చింతలంక ప్రజలకు అందజేశారు.


మాట్లాడుతున్న అంగన్‌వాడి కార్యదర్శి ఎలిజిబెత్‌రేఖ, అధ్యక్షులు ఝాన్సీ

బస్టాండ్ ఆవరణలో హోమియో మాత్రలు పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికులకు డెంగ్యూ, వైరల్ విష జ్వరాల నివారణకు ముందు జాగ్రత్త చర్యగా హెూమియో మందులు బుధవారం పంపిణీ చేశారు. ఆర్టీసీ డిపో మేనేజర్ బెల్లం రామమోహనరావు, రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ అతి తక్కువ ఖర్చుతో హెూమియో మాత్రలతో ప్రమాదకరమైన డెంగీ, విష జ్వరాల బారినుండి కాపాడు కోవచ్చని తెలిపారు. హెూమియో డాక్టర్ కావూరి రఘుచంద్ మాట్లాడుతూ ప్రతీ జబ్బుకి హెూమియోలో మందులున్నాయని అన్నారు. మొదటి దశలోనే మందులు వాడితే ప్రమాద కరమైన జబ్బులు రాకుండా రక్షించు కోవచ్చని తెలిపారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా హెూమియో మందులు బాగా పని చేస్తాయని పేర్కొన్నారు. ఆర్టిసి ఆవరణలో పంపిణీ చేసినందుకు డిపో మేనేజర్ రామ్మోహనరావు రోటరీ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, డాక్టర్ దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, పసుపులేటి ఆంజనేయులు, పువ్వాడ రామకోటేశ్వరరావు, కొల్లా భువనేశ్వరి, మన్నం త్రిమూర్తులు, ఆర్టీసీ కోటయ్య, కొల్లిపర నాగయ్య పాల్గొన్నారు.


హెూమియోపతి మందులను పంపిణీ చేస్తున్న దృశ్యం


వరద బాధితులకు సహాయం అందజేస్తున్న కార్తీక్

బాధితులకు ఆహారం, పాలు పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అకాల వర్షాలతో ప్రకాశం బ్యారేజ్ నుంచి కృష్ణానదిలోకి అత్యధికంగా నీరు విడుదల చేయడంతో లంక గ్రామాలు వరద ముంపుకు గురయ్యాయి. గత నాలుగు రోజులుగా పెసర్లంక, పెద్దలంక, చింతమోటు, జువ్వలపాలెం, మధ్యగూడెం, ఆముదర్లాంక, కిస్కింద పాలెం, తిప్పలకట్ట వరద ప్రభావిత గ్రామాల్లో పడవల ద్వారా పర్యటించి నీటిలో చిక్కుకుని సహాయం కోసం ఎదురు చూస్తున్న బాధిత ప్రజలకు అండగా నిలబడి కార్తీక్ ఫౌండేషన్ సంస్థ సేవలు అందిస్తుంది. వరదల్లో ఉండిపోయిన వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. బాధితులకు భోజనం ప్యాకెట్స్, వాటర్ బాటిల్స్, పాలు, బ్రేడ్, బిస్కెట్ ప్యాకెట్లు కార్తీక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ నండూరి కార్తీక్ స్వయంగా అందిస్తున్నారు. ఎవరైనా సహాయం అందకపోతే తాము సహాయ పండగలమని, 8885333665 నెంబరుకు సమాచారం అందించాలని తెలిపారు. తమ సంస్థ సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కార్తీక్ పౌండేషన్ సభ్యులు ఉన్నారు.


పశువుల దాణా పంపిణీ చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

లంక గ్రామాల్లో పశువులకు దాణా అందజేత

ప్రజాశక్తి - వేమూరు

కొల్లూరు మండలంలో వరద ముంపుకు గురైన గ్రామాల్లో పశువులకు ఉచితంగా మందులు, దాణా బుధవారం పంపిణీలో లోక్ సభ ప్యానెల్ స్పీకర్, బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్, శాసన సభ్యులు నక్క ఆనంద్ బాబూ, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అందజేశారు. వరద ముంపుకు గురైన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. అధికారులు వరద తగ్గిన అనంతరం బాధిత గ్రామాల్లో బ్లీచింగ్, సున్నం చెల్లించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. కార్యక్రమములో జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా ఇన్‌ఛార్జి గాదె వెంకటేశ్వరరావు, అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


వరద సహాయక చర్యల్లో ఎంఎల్ఎ కొండయ్య

సహాయక చర్యల్లో కొండయ్య..

ప్రజాశక్తి - చీరాల

విజయవాడలో వరద ముంపుకు గురైన గ్రామాల్లో బాధితులకు సహాయ చర్యల్లో ఎంఎల్ఎ కొండయ్య పడవ సాయంతో స్వయంగా బాధితుల వద్దకు వెళ్ళి పరామర్శించారు. గత రెండు రోజులుగా ఆయన బాధిత గ్రామాల్లో ఉండి సహాయక చర్యలు చేపట్టారు. గొల్లపూడి, భవానిపురం ప్రాంతాల్లో ఆయన కనిగిరి శాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలసి పర్యటించారు. చీరాల మండలం వాడరేవు గ్రామానికి చెందిన మత్స్యకారుల తోపాటు ఐదు పడవలను బాధితుల అవసరార్థం విజయవాడ తరలించారు. అక్కడ గ్రామాల్లో పడవల సహాయంతో పర్యటిస్తున్నారు. బాధితులకు అల్పాహారం, త్రాగు నీరు అందజేశారు. ఆయనవెంట చీరాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.


పర్చూరులో బాధితులకు ఆహారం పంపిణీ చేస్తున్న నేతలు

ఏలూరి పిలుపుతో ఆహారం ఏర్పాటు

ప్రజాశక్తి - పర్చూరు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు, టిడిపి వాణిజ్య విభాగ రాష్ట్ర అధ్యక్షులు డుండి రాకేష్ ఆదేశాల మేరకు రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు మామిడిపాక హరి ప్రసాదరావు పర్యవేక్షణలో విజయవాడలోని సితార సెంటర్లో లేబర్ కాలనీ, మసీదు సెంటర్లో 2వేల మందికి భోజనం, దుప్పట్లు, వాటర్ బాటిల్స్, బిస్కెట్లు బుధవారం పంపిణీ చేశారు. వాణిజ్య విభాగ జిల్లా నాయకులు గుర్రం శ్రీనివాసరావు, సెక్రెటరీ సాతులూరి నాగమోహనరావు, లాల్ అహ్మద్, కె సాంబశివరావు, మద్దు నాని యానాదిరావు, కనుమల్లపూడి ఆంజనేయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం

ప్రజాశక్తి - అద్దంకి

ముండ్లమూరు మండలం మారెళ్ళ జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు సాయంత్రం వేళలో స్వగ్రామాలకు వెళ్లేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని టిడిపి దర్శి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి, మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి మాజీ సొసైటీ అధ్యక్షుడు మట్ట సుబ్బారెడ్డి తీసుకువెళ్లారు. స్పందించిన మంత్రి అద్దంకి డిపో మేనేజర్‌తో మాట్లాడారు. ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు. మారెళ్ళ నుండి మక్కినవారి పాలెంకు పాఠశాల బస్సు ఏర్పాటు చేశారు. దీంతో సాయంత్రం వేళలో విద్యార్థుల సమస్య తీరింది. గ్రామస్తు లు, విద్యార్థు లు మంత్రి గొట్టిపాటి రవికుమార్, గొట్టిపాట్ల లక్ష్మికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మారెళ్ళ ఎస్ఎంసి కమిటీ ఛైర్మన్ ఎల్లయ్య, నాయకులు కృష్ణ, హనుమం తరావు, మీరావలి, సత్యనారాయణ పాల్గొన్నారు.


ఆర్టీసీ పాఠశాల బస్సు ప్రారంభిస్తున్న దృశ్యం

పంటలకు జీవం పోసిన వర్షం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నెలరోజులుగా వానలు కురవక రైతన్నల్లో నెలకొన్న ఆందోళన గత రెండు రోజులుగా కురిసిన వర్షాలతో తొలగింది. జూలై మధ్యలో కొద్దిగా కురిసిన వర్షాలు ఆగస్టు మొత్తం ముఖం చాటేశాయి. దీంతో అనావృష్టితో మరోసారి పంటలకు నష్టం వాటిల్లింది. తుఫాను ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పంటలకు జీవం పోసినట్లైంది. రెండు రోజుల్లో యర్రగొండపాలెంలో 96.0 మిల్లి మీటర్లు, త్రిపురాంతకంలో 142.8 మిల్లి మీటర్లు, పుల్లలచెరువులో 122.2 మిల్లి మీటర్లు, పెద్దదోర్నాలలో 107.6 మిల్లి మీటర్లు, పెద్దారవీడులో 79.0 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదైంది. యర్రగొండపాలెంలో సాధారణ సాగు విస్తీర్ణం 7,720 హెక్టార్లు కాగా 1,302 హెక్టార్లలో పంటలు సాగయ్యాయి. పుల్లలచెరువు మండలంలో 10,174 హెక్టార్లు సాధారణ సాగు విస్తీర్ణం కాగా 399 హెక్టార్లలో మాత్రమే పంటలు సాగయ్యాయి. త్రిపురాంతకంలో 7,979 హెక్టార్లు సాధారణ సాగు విస్తీర్ణం కాగా కేలవం 505 హెక్టార్లలో పంటలు సాగయ్యాయి. పెద్దారవీడు మండలంలో 6,307 హెక్టార్లు సాధారణ సాగు విస్తీర్ణం కాగా 1,165 హెక్టార్లల్లో మాత్రమే వివిధ రకాల పంటలు సాగయ్యాయి. పెద్దదోర్నాల మండలంలో 4,552 హెక్టార్లు సాధారణ సాగు విస్తీర్ణం కాగా 621 హెక్టార్లలో వివిధ రకాల పంటలు సాగయ్యాయి.



పచ్చగా మారిన పత్తితోట

ఎరువులకు పెరుగనున్న గిరాకీ

వర్షాలు తగ్గిన వెంటనే రైతులు ఎరువుల కేంద్రాల వద్ద భారీగా క్యూ కట్టే అవకాశాలున్నాయి. వ్యవసాయాధికారులు ఎరువుల కొరత లేదని చెబుతున్నా ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాల్సిన అవసరం ఉంది. గత ఏడాది ఒక్కసారిగా వర్షం కురవడంతో యూరియా కొరత ఏర్పడింది. గత అనుభవాల దష్ట్యా డీలర్లు కత్రిమ ఎరువుల కొరత సష్టించకుండా వ్యవసాయాధికారులు తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

దర్శి మండలం పోతవరం గ్రామంలో వైసిపి కార్యకర్త కోటా నాగేంద్ర వివాహావేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ వేడుకల్యోల దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పాల్గొని నూనత వరుడిని ఆశ్వీదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకుడు కోరే సుబ్బారావు, వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి- పిసిపల్లి

మండల పరిధిలోని గ్రామాల్లో పారిశుధ్యపనులు చేపట్టినట్లు ఎంపిడిఒ కె. శ్రీనివాసరెడ్డి తెలిపారు. గ్రామాల్లో చేపట్టిన పారిశుధ్య పనులు బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లపై మురుగు నీరు నిల్వ ఉన్నట్లు తెలిపారు. ఈ క్రమంలో అంటు రోగాలు ప్రబలే ప్రమాదం ఉందన్నారు.ఈ పాటికే జ్వరాలతో ప్రజల బాధపడుతున్నారు. దోమల నివారణకు గ్రామాల్లోని వీధుల్లో బ్లీచింగ్ పిచికారీ చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

జన్‌మన్ పథకంపై అవగాహన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం : మండల పరిధిలోని గంజివారిపల్లి గ్రామ పంచాయతీలో గల గాంధీ నగర్, శాంతి నగర్ చెంచు గూడేలలో బుధవారం పియం-జన్‌మన్ పథకం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా మార్కాపురం డిఎల్‌డిఒ సాయికుమార్ మాట్లాడుతూ గిరిజనులందరికీ అందరికీ పక్కా ఇల్లు, వైద్యం, విద్య, ఇంటింటికీ మంచినీటి సదుపాయం, రహదారి సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ తమ వివరాలు పొందుపరచుకొని వారికి కావాల్సిన ధ్రువీకరణ పత్రాలైన ఆధార్ కార్డు, పియమ్ జన్ ధన్ బ్యాంక్ అకౌంటు, కుల దృవీకరణ, జాబ్ కార్డు, రేషన్ కార్డు మొదలగు అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఐటిడిఎ స్పెషల్ ఆఫీసర్ కె నాగేశ్వరరావు, ఆర్డీటి ఏరియా టీం లీడర్ గిరిజ, ఆర్వోఎఫ్ఆర్ కోఆర్డినేటర్ మంతన్న పాల్గొన్నారు.

మర్రిపాలెం చెంచుగూడెంలో..

పెద్దదోర్నాల: మండలంలోని బోడే నాయక్ తాండా గ్రామ పంచాయతీ పరిధిలో గల మర్రిపాలెం చెంచుగూడెం నందు బుధవారం ఐటీడీఏ ఉపాధి సాంకేతిక సహాయకులు షేక్ లాల అహ్మద్ ఆధ్వర్యంలో పీఎం జన్‌మన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఐటీడీఏ వెలుగు కోఆర్డినేటర్ మోహన్‌రావు, జూనియర్ సాంకేతిక సహాయకులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

వరద బాధితుల సహాయార్థం మండల కేంద్రమైన హనుమంతునిపాడులో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకొనేందుకు అందరూ ముందుకు రావాలన్నారు. రూ.2,560 విరాళంగా సేకరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు జి.రాములు, రమేష్, కత్తి ఏబు తదితరులు పాల్గొన్నారు.



హనుమంతునిపాడు లో విరాళాలు సేకరిస్తున్న నాయకులు




వెలిగండ్లలో విరాళాలు సేకరిస్తున్న నాయకులు

వెలిగండ్ల :విజయవాడ వరద బాధితుల సహాయార్థం సిఐటియు ఆధ్వర్యంలో వెలిగండ్లలో బుధవారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా పురవీధులలోని షాపులు, ప్రజల వద్ద నుంచి విరాళాలు రూ.4,055 విరాళంగా సేకరించారు. విరాళాలకు సహకరించిన షాపుల యజమానులు మరియు ప్రజలకు సిఐటియు మండల కార్యదర్శి రాయల మాలకొండయ్య ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పగడాల చక్రిరావు, పత్తిపాటి యానాదిరావు, ఆయనకోట రంగస్వామి, కారంపూడి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మహిళా ఉపాధ్యాయులకు ఆటలపోటీలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా రెండో రోజు బుధవారం యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మహిళా ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించారు. పోటీలను ప్రారంభించిన ఎంఈవో పి ఆంజనేయులు మాట్లాడుతూ ఆటలలో మహిళా ఉపాధ్యాయులు ముందుకు వచ్చి పాల్గొనడం ఆనందదాయరమన్నారు. అనంతరం షాట్‌పుట్, జావలింగ్ త్రో, పరుగు పందెం, డస్ట్ గేమ్, లాంగ్ జంప్ మొదలైన క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 మల్లూ నాయక్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఆటల పోటీలను ప్రారంభివస్తున్న ఎంఇఒ

వరద బాధితులకు సాయం అందిస్తాం : గూడూరి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

విజయవాడ వరద బాధితులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు తెలిపారు. ఎరిక్షన బాబుకు విజయవాడ నగరంలోని 43వ డివిజన్ బాధ్యతలను పార్టీ అప్పగించింది. ఆ డివిజన్ పరిధిలోని ప్రజలకు ఆహార పోట్లాలు, పునరావాస కాలనీలకు తరలింపు, తదితర పనులను పర్యవేక్షించాలని ఆదేశించింది. పార్టీ ఆదేశాల మేరకు ఎరిక్షన్‌బాబు బుధవారం 43వ డివిజన్‌లో బాధ్యతలు చేపట్టారు. బాధితులకు ప్రభుత్వం నుంచి, దాతల ద్వారా ఆహార పొట్లాలు, పాలు, మంచినీరు తదితర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ వరద బాధితులకు ప్రభుత్వం తరుపున అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



ఆహార పొట్లాలను తీసుకెళ్తున్న గూడూరి



పేపర్ బాయ్‌ని సన్మానిస్తున్న విలియన్, తదితరులు

పేపర్‌బాయ్ శ్రమ వెలకట్టలేనిది..

ప్రజాశక్తి-పిసిపల్లి

పేపర్‌బాయ్ శ్రమ వెలకట్టలేనిదని విశ్రాంత అగ్నిమాపక ఉద్యోగి బి.విలియన్ అన్నారు. పేపర్‌బాయ్స్ డే సందర్భంగా పీసీపల్లిలో ప్రజాశక్తి పేపర్ బాయ్‌గా గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న కొడవటికంటి కాంతారావు(కేకే)ను బుధవారం సాయంత్రం విజయనగర్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వై.విజయకుమార్ కాంతారావుకు నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో తలకొండపాడు మాజీ సర్పంచ్ వై.విజయకుమార్, ప్రజాశక్తి విలేకరి పి.మహేష్, విజయనగరం యూత్ గుంటగాని స్టీఫెన్, గుంటగాని పిచ్చయ్య, కోంద్రు రాహుల్, తాళ్లూరి అవినాష్, జి.అభిషేక్, కరుణాకర్, టి.చక్రవర్తి, జి.సాత్విక్ పాల్గొన్నారు .

ఇన్వర్టర్ బహూకరణ

ప్రజాశక్తి-పిసిపల్లి

పిసిపల్లిలోని కెజిబివి పాఠశాలకు రూ.41 వేల విలువైన ఇన్వర్టర్‌ను దాత బహుకరించినట్లు ప్రిన్సిపల్ సుజాత తెలిపారు. దాత జనసేన రాష్ట్ర కమిటీ సభ్యులు మాదాసు రమేష్ ఇన్వర్టర్‌ను కెజిబివి పాఠశాల ప్రిన్సిపల్ సుజాతకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాసరెడ్డి , ఎంఇఒ-2 శ్రీనివాసులు, ఇఒఆర్ నాగమల్లేశ్వరి, టిడిపి మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య, నాయకులు మూలే సత్యంరెడ్డి , జోసెఫ్, వీరయ్య, ఎబినేజర్, మూల మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఉచితంగా ఆపరేషన్ నిర్వహణ

ప్రజాశక్తి-త్రిపురాంతకం

జనసేన నాయకులు యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ పాకనాటి గౌతమ్ రాజ్ విజయవాడ కానూరులోని తన సొంత ఆసుపత్రి నందు ఉచితంగా రూ.రెండు లక్షలు ఖర్చు గల శస్త్ర చికిత్సను విజయవంతంగా చేసారు. సూర్యాపేట, తెలంగాణ రాష్ట్రానికి చెందిన చరణ్ తేజ (19) కడుపులో కణితి పెరిగి శస్త్ర చికిత్స కోసం జనవాణిలో తమ సమస్యను తెలిపారు. ఈ విషయం తెలుసుకొన్న డాక్టర్ గౌతమ్ రాజ్ వారి ఆర్థిక పరిస్థితిని గమనించి.. శస్త్రచికిత్స ఉచితంగా చేశారు. జనవాణి తరుపున వచ్చిన ఫిర్యాదులలో పరిష్కరించబడిన 3వ శస్త్ర చికిత్స ఇదని ఆయన పేర్కొన్నారు.



సన్మానం పొందుతున్న కోటపాటి శ్రీనివాసులు

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

దోర్నాల ఎంపిపి పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న కోటపాటి శ్రీనివాసులు ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. దీంతో బుధవారం ఆయన్ను ఎంపిపి పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాగ్రహీత శ్రీనివాసులు మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాకుడు అవార్డు రావడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ బిల్లులకు చెల్లింపులేవీ?

రెండేళ్లుగా రూ.లక్షల్లో పెండింగ్ కరెంట్ బిల్లులు

ప్రజాశక్తి - కారంచేడు

ప్రభుత్వ పాఠశాలలకు గత రెండేళ్లుగా కరెంటు బిల్లులు మంజూరు కాక పాఠశాల ఉపాధ్యాయులు సొంత నగదు కట్టుకుంటున్న పరిస్థితి వివిధ మండలాల్లో జరుగుతుంది. పెండింగు బిల్లులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని, జిల్లా ఉన్నతాధికారులను అనేకసార్లు విజ్ఞప్తులు వెళ్లినప్పటికీ అధికారులు స్పందించలేదు. గత ప్రభుత్వంలో రెండేళ్ల కాలంగా ప్రభుత్వ పాఠశాలలకు వస్తున్న కరెంట్ బిల్లులను తమ సొంత నగదుతో కట్టుకుంటున్న పరిస్థితి ఉన్నదని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని 33 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా ఒక్కొక్క పాఠశాలకు నెలకు రూ.500 నుండి రూ.2వేల వరకు కరెంటు బిల్లులు వస్తుంటాయి. ఏడాదికి అన్ని పాఠశాలలకు కలిపి రూ.1.60లక్షల కరెంట్ బిల్లులకు ఖర్చు అవుతుంది. అలాగే పర్చూరు మండలంలో 50పాఠశాలలు ఉండగా ఆయా పాఠశాలల కరెంటు వినియోగాన్ని బట్టి ఏడాదికి రూ.3లక్షల వరకు కరెంటు బిల్లు వస్తుంది. ఇవన్నీ ఆయా పాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యుత్ శాఖ వారికి కట్టుకుంటున్న పరిస్థితి ఉంది. గతంలో ప్రభుత్వంలో పెండింగ్ ఉన్న విద్యార్థుల సంఖ్యను బట్టి తక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్న పాఠశాలలకు ఏడాదికి రూ.10వేలు, మధ్యస్థ సంఖ్య ఉన్న పాఠశాలలకు ఏడాదికి రూ.25వేలు, ఎక్కువ సంఖ్య ఉన్న పాఠశాలలకు ఏడాదికి రూ.50వేలు విద్యుత్తు బిల్లులను ప్రభుత్వం చెల్లిస్తుందని, అయితే గత రెండేళ్లుగా ఒక్క పైసా కూడా ప్రభుత్వం నుంచి విడుదల కాలేదని పలువురు ఉపాధ్యాయులు చెప్తున్నారు. 2019 నుండి 2022 వరకు ఇచ్చిన కరెంట్ బిల్లుల కంటే సగానికిపైగా తగ్గించి వేసిన పరిస్థితి ఉన్నదని తెలిసింది. ఈ రెండు మండలాల్లోని రూ.9లక్షల వరకు కరెంటు బిల్లు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉంది. రెండు మండలాల్లోనే ఇంత బకాయి ఉండగా జిల్లా వ్యాప్తంగా ఎన్ని లక్షలు పెండింగ్ ఉందో అర్థం చేసుకోవచ్చు. నూతనంగా వచ్చిన ప్రభుత్వమైన పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని కోరుతున్నారు.

మధ్యాహ్న భోజనం ఉన్నా తప్పని ఇంటి భోజనం

ప్రజాశక్తి - చీరాల


క్యారేజీల్లో ఇంటి భోజనం చేస్తున్న విద్యార్థినిలు

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పెడుతున్నారు. అయినప్పటికీ విద్యార్థినీ, విద్యార్థులు ఇంటి వద్ద నుంచి క్యారేజీలు తెచ్చుకొని మధ్యాహ్న భోజనం చేస్తున్నారు. 4రోజుల క్రితం మండలంలోని ఈపురుపాలెం బాలికల ఉన్నత పాఠశాల్లో ఉపాధ్యాయులు ఒక్కరు కౌన్సిలింగ్ జరుగుతుంది. అదేరోజు పర్చూరు డిప్యూటీ డిఇఒ, చీరాల ఎంఈఓ పాఠశాల హెచ్ఎం ఇతర ఉపాధ్యాయులు అందరూ అదే ప్రాంతంలో ఉన్నారు. అదే రోజు జరుగుతున్న మధ్యాహ్న భోజనం విద్యార్థులకు వడ్డించే క్రమంలో పలువురు పాఠశాల విద్యార్థులు ఇంటి నుంచి క్యారేజీలు తెచ్చుకొని ఆరు బయట భోజనం చేస్తున్నారు. ఈ విషయమై అక్కడున్న పాఠశాల ఉపాధ్యాయులను ప్రశ్నించగా మధ్యాహ్న భోజనం విద్యార్థులు ఇంటి వద్ద నుంచి కొంత మంది తెచ్చుకొని తింటున్నారని, అయితే పాఠశాల్లో పెట్టే భోజనాన్ని క్యారేజీలో పెట్టుకొని అనంతరం ఇంటికి తీసుకెళ్తారని ఆమె పొంతనలేని సమాధానం చెప్పటం అధికారులను ఆశ్చర్యంకు గురుచేసింది. అయితే అదే ప్రాంతంలో ఉన్న విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ విషయమై విద్యార్థులను ఎందుకు మధ్యాహ్న భోజనం చేయడం లేదని అడిగిన సందర్భాలు లేవని తెలిసింది. మధ్యాహ్న భోజనానికి సంబంధించి మెనూ ప్రకారం పెడుతున్నామని చెబుతున్న దానిలో సరైన రుచికరంగా పెట్టడం లేదని, అందుకే ఇంటి నుండి విద్యార్థులు క్యారేజీలు తెచ్చుకుంటున్నారని తెలిసింది. క్యారేజీలు తెచ్చుకునే విద్యార్థుల రేషన్ బియ్యం ఏమవుతుంది? అందుకు సంబంధించిన రికార్డులు సక్రమంగానే ఉన్నాయా? అనే వాస్తవాలు ఉన్నత అధికారుల విచారణలో తెలియాల్సిందే. అయితే దీనిపై పాఠశాల్లో ఉన్న ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

వరద బాధితులకు అండగా రక్షణ సిబ్బంది

ప్రజాశక్తి - భట్టిప్రోలు


మాజీ సైనిక్ ఉద్యోగి యాకతలి బేగ్

భారత రక్షణ రంగంలో పనిచేస్తున్న డిఫెన్స్, ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ పెన్షనర్స్, ఆన్ సర్వీసులో ఉన్న ఉద్యోగులు వరద బాధితులకు అండగా నిలవాలని మాజీ హవల్దార్ యకతలి బేగ్ కోరారు. వరదలు, విపత్తులతో ప్రజలు అతలా కుతలమై అల్లాడుతున్నారని పేర్కొన్నారు. బాధిత ప్రజలకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎక్కడో బోర్డర్లో ఉండి దేశ రక్షణ చేస్తున్న వివిధ రంగాల్లో పనిచేసే ఉద్యోగులు వారి కుటుంబాలకు ఇక్కడ ప్రభుత్వాలు అండగా ఉండి విపత్కర పరిస్థితుల్లో ఆదుకుంటున్నాయని అన్నారు. అలాంటి ప్రభుత్వానికి అండగా నిలబడేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. దీనికిగాను ఉద్యోగులు 365 రోజుల్లో ఒకరోజు వేతనాన్ని బాధితులకు సహాయం చేద్దామని సూచించారు. సహాయం చేయదలచిన వారు తమ ఉద్యోగం క్యాడర్, పేరు, ఫోన్ నెంబర్ నమోదు చేస్తూ ఎకౌంట్ నెంబర్ 20040714305 కు పంపిస్తే దానిని సమకూర్చుకొని అందరం కలిసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సహాయనిధికి జమ చేయడం జరుగుతుందన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - పంగులూరు


గాయపడ్డ ఇంటూరి వీరాంజనేయులు

మండలంలోని 16వ నెంబరు జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముప్పవరం గ్రామానికి చెందిన ఇంటూరి ఆంజనేయులు అలియాస్ స్వామి తీవ్రంగా గాయపడ్డారు. జాతీయ రహదారిపై స్టార్ సిటీ ఎపి 27బిడి 4957 నంబరు గల బైకుపై బైట మంజులూరు వైపు వెళుతున్న ఆయనను అదే రహదారిలో వస్తున్న టిఎన్ 52 ఎసి 0352 నంబరు గల లారీ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డట్టు పోలీసులు తెలిపారు. తలకు బలమైన గాయాలు కావడంతో హైవే అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం ఒంగోలు కిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. లారీని అదుపులోకి తీసుకొని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


మాట్లాడుతున్న ఎంపిడిఓ దేవసేన కుమారి, డాక్టర్ హరికృష్ణ

జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని మణికేశ్వరంలో ఎంపిడిఒ ఆర్ దేవసేనకుమారి, ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ మనోజ్ బుధవారం గ్రామంలో పర్యటించారు. విష జ్వరాల బారిన పడిన పలువురికి వైద్య పరీక్షలు చేశారు. విష జ్వరాలు ప్రబల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులు, ఆరోగ్య సిబ్బందికి సూచనలు చేశారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం, ఖాళీ స్థలాల్లో పేరుకపోయిన చెత్త, పిచ్చిమొక్కలు, నీటి నిల్వలు పెరగడం ద్వారా దోమలు వ్యాప్తి చెంది వ్యాధులు సంక్రమించటానికి ప్రధాన కారణం అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కరిముల్లా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


బాధితులకు ఆహార పొట్లాలు ఇస్తున్న వాసవి సభ్యులు

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఆహారం ఏర్పాటు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలు, వెల్లటూరు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో లంక గ్రామాల్లో ముంపుకు గురైన వరద బాధితులకు ఆహార పదార్థాలు, పండ్లు, త్రాగునీరు బుధవారం పంపిణీ చేశారు. వెల్లటూరు నుండి లంక గ్రామాలకు తరలించే వాహనాన్ని వాసవి క్లబ్ జిల్లా అధ్యక్షులు ప్రారంభించారు. క్లబ్ ఆధ్వర్యంలో నిరంతరం సేవలు చేపట్టనున్నట్లు తెలిపారు. సర్వం కోల్పోయిన బాధితులకు తమవంతు సహాయంగా అందించినట్లు తెలిపారు. 500 ఆహార పొట్లాలు, 3వేల యాపిల్ పండ్లు, 10వేల వాటర్ ప్యాకెట్లు, 10వేల బిస్కెట్ ప్యాకెట్లను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా అధ్యక్షులు పువ్వాడ నాగ వెంకటనారాయణ, నంబూరు నాగభూషణం, పూనుగుంట్ల శ్రీధర్, కూరల్ల రవి, బుర్లే రాంప్రసాద్ పాల్గొన్నారు.


పౌష్టికాహార అవగాన ర్యాలి చేస్తున్న అంగన్‌వాడీలు

అవగాహన సదస్సు

ప్రజాశక్తి -యద్దనపూడి

మండలంలోని పడమట పెద్దివారిపాలెం గ్రామంలో పౌష్టిక ఆహార మాసోత్సవాల్లో భాగంగా బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పర్చూరు సిడిపిఒ సుభద్ర మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకోవాలని చెప్పారు. బలమైన ఆహారం తీసుకున్నప్పుడు బాలింతలు, చిన్న బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ చెరుకూరి, సుజాత, అంగన్‌వాడీ కార్యకర్త సునీత కుమారి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.


కొల్లూరు వెళుతున్న ఇంకొల్లు పారిశుద్ధ్య కార్మికులు

కొల్లూరుకు ఇంకొల్లు పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి - ఇంకొల్లు

వరద ముంపుకు గురైన ప్రాంతాలు, గ్రామాల పారిశుద్ధ్య కార్మికులకు అక్కడగా పారిశుద్ధ్య పనులు నిర్వహించేందుకు తరలి వెళుతున్నారు. స్థానిక పంచాయితీ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులు కొల్లూరు మండలంకు వెళ్లారు. పంచాయితీ కార్యదర్శి కోటి నాగయ్య మానవత్వంతో అక్కడ పనుల నిర్వహణకు పంపినట్లు తెలిపారు. అక్కడ పారిశుద్ధ్య పనులు పూర్తయ్యే వరకు ఉండాలని తెలిపారు.


పురస్కారాలు అందజేస్తున్న పుట్టరాజు ట్రస్ట్ ప్రతినిధులు

ఉపాధ్యాయులకు పురస్కారాలు

ప్రజాశక్తి - అద్దంకి

గురుపూజోత్సవం సందర్భంగా పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానోత్సవం మారం సేవాసదన్ వేదికగా బుధవారం ఘనంగా నిర్వహించారు. వారణాసి రఘురామశర్మ అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యతను విశదీకరించారు. ధర్మవరపు గంగాధరరావు మాట్లాడుతూ సమాజాన్ని ముందుకు నడిపించడంలో ఉపాధ్యాయుల కృషి వివరించారు. చప్పిడి వీరయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల పాత్రను సమాజ నిర్మాణంలో కీలకమని పేర్కొన్నారు. లక్కరాజు శ్రీనివాసరావు సన్మానం నిర్వహించారు. కార్యక్రమంలో చుండూరి మురళీసుధాకరరావు, డాక్టర్ యు దేవపాలన, లక్కరాజు చంద్రశేఖర్, డివిఎం సత్యనారాయణ, అన్నమనేని వెంకటరావు, మహమ్మద్ రఫీ, కోలలపూడి శ్రీనివాసరావు, రాజశేఖర్, కెవి పోలిరెడ్డి, కంఠంరాజు శివరామ కోటేశ్వరరావు, కొండకావూరి కుమార్, వామరాజు వేంకటేశ్వరరావు పాల్గొన్నారు. పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, శైలజ దంపతులు ఐదుగురు ప్రతిభావంతులైన ఉపాధ్యాయులకు పురస్కారాలు అందించారు.

ఈకెవైసికి రెండు వారాలే గడువు

ప్రజాశక్తి - పంగులూరు

ఖరీఫ్ పంటలకు ఈకెవైసీ ప్రక్రియ మొదలైందని, ఇక రెండు వారాల గడువే ఉందని ఎఒ డి సుబ్బారెడ్డి బుధ వారం చెప్పారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు సంయుక్తంగా పంటల బీమా పథకాన్ని అమలు చేస్తున్నాయని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో పంట నష్టం వాటిల్లిన రైతులకు ఈ పథకం ఆసరాగా నిలుస్తుందని అన్నారు. బీమా పొందేందుకు అన్నదాతలు తమ పంటలకు ఈకెవైసి చేయించుకోవాలన్నారు. ఈనెల 15వరకు గడువు ఉందని తెలిపారు. ఈకెవైసీ పూర్తి చేయకపోతే పంటల బీమా డబ్బులు పొందలేరని అన్నారు. ఈకెవైసి పూర్తి చేసే దుకు రైతులు ఎంత భూమిలో ఏ పంట పండిస్తున్నారన్న వివరాలను వ్యవసాయ శాఖ సిబ్బందికి తెలపాలని అన్నా రు. తమ సిబ్బంది పొలాల వద్దకు వెళ్లి పంట నమోదు తో పాటు ఈకెవైసి చేస్తారని, రైతు ఆధార్, మొబైల్ నెంబర్, పొలం సర్వే నెంబర్‌తో పాటు పొలం వద్ద ఫోటోలు తీసి అప్లోడ్ చేసి పంట నమోదు పూర్తయిన తర్వాత ఈకెవైసికి వేలిముద్రలు తీసుకుంటారని చెప్పారు. రైతులు రైతు సేవా కేంద్రాలకు వెళ్లి ఈకెవైసికి సంబంధించిన వివరాలు సమర్పించాలన్నారు. నిర్ణీత గడువులోగా ఈకెవైసి పూర్తి చేసుకోవాలని చెప్పారు.

అన్ని విధాలా ఆదుకుంటాం..: ఆనందబాబు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

కృష్ణా నది వరదల కారణంగా లంక గ్రామాల్లో ముంపుకు గురైన బాధితులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, అధైర్య పడవద్దని శాసన సభ్యులు, టిడిపి పోలీసు బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు భరోసా ఇచ్చారు. భట్టిప్రోలు మండలం చింతమోటు, పెదలంక ,పెసర్లంక గ్రామాల్లో గురువారం సాయంత్రం ట్రాక్టర్‌పై పర్యటించారు. బాధితులను పరామర్శించారు. గురువారం మధ్యాహ్నం నుండి వరద తగ్గుముఖం పట్టడంతో లంక గ్రామాల్లో అక్కడక్కడ రహదారులు బయటపడ్డాయి. దీంతో రైతులు ఏర్పాటు చేసిన ట్రాక్టర్‌పై ఆయన పర్యటించి బాధితులను పలకరించి మనోధైర్యాన్ని నింపారు. భారీ వర్షానికి అనుకోకుండా ఒక్కసారిగా వరద ఇంత పెద్ద ఎత్తున సంభవించడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు. దీని నుండి ప్రజలు, రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందన్నారు. గత నాలుగు రోజులుగా వరద కారణంగా రాష్ట్ర మంత్రులు, జిల్లా అధికారులు అప్రమత్తమై గ్రామాల్లో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. బాధితులను సంరక్షించేందుకు అధికారులు నిద్రాహారాలు మాని ఎంతో కృషి చేశారని అభివర్ణించారు. ఎన్నడు లేనివిధంగా కృష్ణా నదికి ఇంత పెద్ద ఎత్తున వరద సంభవించడంతో గ్రామాల్లో ప్రజలు అన్ని విధాల ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. వేలాది ఎకరాల్లో వాణిజ్య పంటలు దెబ్బతిన్నాయని అన్నారు. వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా పంట నష్టపరిహారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో వరద నీరు పూర్తిగా తగ్గిన అనంతరం రహదారులు శుభ్రపరిచి బ్లీచింగ్, సున్నం చల్లి తక్షణమే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలకు అంటు వ్యాధులు ప్రబలకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఆయా శాఖల అధికారులు ఉన్నారు.



లంక గ్రామాల్లో వరద బాధితులను పరామర్శిస్తున్న ఎంఎల్ఎ నక్కా ఆనందబాబు

వరద బాధితులకు 'ప్రకాశం' ఆపన్న హస్తం

- 13 ట్రాక్టర్లు విజయవాడకు తరలింపు
- విద్యుత్ పునరుద్ధరణ పనులకు 120 మంది సిబ్బంది
- దాతృత్వం చాటుకున్న ఎంపి మాగుంట
- 10 వేల ఆహార ప్యాకెట్లు పంపిన ఇంజినీరింగ్ కాలేజెస్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

విజయవాడ వరద బాధితులకు ప్రకాశం జిల్లా ప్రజలను ఆపన్న హస్తం అందిస్తున్నారు. అధికార యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు వారికి తోచిన విధంగా వరద బాధితులను ఆదుకుంటున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ పనుల్లో పాల్గొనటానికి 13 ట్రాక్టర్లను పంపించారు. దెబ్బతిన్న విద్యుత్ పునరుద్ధరణకు జిల్లా నుంచి 120మంది సిబ్బంది, ఇంజినీర్లు వెళ్ళారు. వరద బాధితులను ఆదుకునేందుకు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. క్విస్, పేస్ ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యం 10వేల ఆహార ప్యాకెట్లను బస్సుల్లో విజయవాడకు పంపారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను ఆదుకోవడానికి, సహాయ కార్యక్రమాల్లో పాల్గొనటానికి వీలుగా జిల్లా నుంచి 13 ట్రాక్టర్లను పంపుతున్నట్లు కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా తెలిపారు. ఒంగోలులోని ఉప రవాణా కమిషనర్ కార్యాలయం నుంచి ట్రాక్టర్ల యజమానులతో మాట్లాడి వాటిని వరద ప్రభావిత ప్రాంతాలకు పంపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరద సహాయం కోసం జిల్లా నుంచి 50 ట్రాక్టర్లను పంపాలని కోరారని, త్వరలో మిగిలిన ట్రాక్టర్లను కూడా పంపుతామని తెలిపారు. వరద ముంపునకు గురైన ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో ప్రకాశం జిల్లా సిబ్బంది పాల్గొంటున్నారని ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఈ కెవిజి సత్యనారాయణ తెలిపారు. జిల్లా నుంచి పంపుతున్న రెండు జనరేటర్ వాహనాలకు బుధవారం విద్యుత్ భవన్ వద్ద ఆయన జెండా ఊపి పంపారు. జిల్లా నుంచి ఇప్పటికే 120 మంది సిబ్బంది, ఇంజనీర్లు వరద ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో నిమగ్నమయ్యారన్నారు. వంద హాలోజన్ బల్బులను పంపామని, ప్రస్తుతం 125 కెవి సామర్థ్యం కలిగిన రెండు జనరేటర్లు పంపుతున్నా మన్నారు. మరొక 50 మంది సిబ్బందిని పంపడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రజలకు యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరా చేయడానికి నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు.



కలెక్టర్‌కు వరద సహాయం అందజేస్తున్న మాగుంట ప్రతినిధులు

దాతృత్వం చాటుకున్న ఎంపి మాగుంట

ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి రూ.10లక్షల విరాళం ప్రకటించి ఆ మొత్తాన్ని కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియాకు అందజేశారు. విపత్కర పరిస్థితిలో ఉన్న వరద బాధితులను ఆదుకోవలసిన బాధ్యత మనందరిపై వున్నదని యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డి అన్నారు. కార్యక్రమంలో తాతా ప్రసాద్, మాజీ జిల్లా సహకార సంఘ అధ్యక్షులు బెల్లం సత్యనారాయణ, కండె శ్రీనివాసులు, కుప్పా రంగనాయకులు, ఆత్మకూరి బ్రహ్మయ్య, జయవరం కృష్ణారెడ్డి, షేక్ అన్వర్ బాషా పాల్గొన్నారు. క్విస్ ఇంజనీరింగ్ కళాశాల 5వేలు, పేస్ ఇంజనీరింగ్ కళాశాలల 5వేలు కలిపి 10వేల ఉలిహారా ప్యాకెట్లు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉప సంచాలకులు ఎం లక్ష్మా నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో విజయవాడకు తరలించారు.



ట్రాక్టర్లను తరలిస్తున్న కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా

కుడి కాల్వకు పూర్తిస్థాయిలో సాగర్ నీరివ్వాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు డిమాండ్
- వరికి నీళ్ళు ఇవ్వలేమని చెప్పటం అన్యాయం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

నాగార్జునసాగర్ కుడి కాల్వకు వరి సాగు చేసుకునేందుకు పూర్తి స్థాయిలో సాగర్ నీరు ఇవ్వాలని ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు జుజ్జూరి జయంతి బాబు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పమిడి వెంకటరావు మాట్లాడుతూ ఇటీవల కలెక్టర్ జిల్లాకు సాగర్ నీళ్ళు ఆరు తడులకే ఇస్తాం, వరిసాగుకు ఇవ్వమని ప్రకటించటం రైతులను అన్యాయం చేయటమేనన్నారు. ప్రస్తుతం అన్ని డ్యాములు నిండి లక్షలాది క్యూసెక్కుల నీరు సముద్రానికి పోతులంటే వరి సాగుకు నీరు రాదని చెప్పటంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. సాగర్‌లో 540 అడుగుల నీరు ఉన్నప్పుడే వరి సాగుకు నీళ్ళు ఇచ్చారని, ప్రస్తుతం పూర్తిగా 590 అడుగులకు వచ్చి పొంగి పొర్లుతుంటే వరికి నీరు ఇవ్వలేమని చెప్పటాన్ని రైతులు సహించరని తెలిపారు. సాగర్ పరిధిలోని అన్ని చెరువులను నింపి వరి సాగుకు అవకాశం ఇవ్వాలన్నారు. గత రెండేళ్ళుగా వరి గిట్టుబాటు కాక, వర్షాలు లేక పంటను సాగు చేయలేకపో యారన్నారు. ప్రస్తుత తిండి గింజలకు సంక్షోభం వచ్చే పరిస్థితులలో వరిని ప్రోత్సహించాల్సింది పోయి నీరు ఇవ్వమని ప్రకటించటం ఏమిటని అన్నారు. సమావేశంలో రైతు భరోసా, 2023 ఇన్సూరెన్స్ బకాయిలు ఇవ్వాలని, వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించటాన్ని వ్యతిరేకి స్తూ ఆందోళనలు చేయాలని తీర్మానించారు. సెప్టెంబర్ లో జరిగే రెవెన్యూ సదస్సుల్లో జోక్యం చేసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె మాబు, బెజవాడ శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి చిన్నపురెడ్డి, జిల్లా నాయకులు డి తిరుపతిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కొల్లూరి వెంకటేశ్వర్లు, ముప్పరాజు బ్రహ్మయ్య, కె శ్రీనివాసరెడ్డి, కరిచేటి హనుమంతరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు



బాధితులకు దుస్తులు అందజేస్తున్న ఎంఎల్ఎ ఆనందబాబు

బాధితులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని వివిధ ప్రాంతాల్లో వరద ముంపు గ్రామాల బాధితులకు శాసన సభ్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు ఆధ్వర్యంలో దుప్పట్లు, దుస్తులు అందజేశారు. వరద ముంపు ప్రాంతాల నుండి వచ్చి పునరావాస కేంద్రాల్లో ఉంటున్న బాధితులకు దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్, మోటూరు పుణ్య శ్రీనివాసరావు, జనసేన నాయకులు గాదె వెంకటేశ్వరావు , జనసేన పార్టీ సమన్వయ కర్త ఊసా రాజేష్, జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి సోమరౌతూ అనురాధ, కొల్లూరు, భట్టిప్రోలు మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



అద్దంకి నుండి ఆహార పొట్లాలు తరలిస్తున్న వాహనం

వరద బాధితులకు ఆహార పొట్లాలు తరలింపు

ప్రజాశక్తి - అద్దంకి

మంత్రి గొట్టిపాటి రవికుమార్ విజయవాడలో వరద బాధితులు ఆదుకునేందుకు తన వంతుగా గత రెండు రోజుల నుండి 80వేల మందికి తెలుగుదేశం ఆధ్వర్యంలో వంట తయారు చేయించి ఆహార పదార్థాలను బాధితులకు తరలిస్తున్నారు. బుధవారం పట్టణం నుండి ఐదువేల పాల ప్యాకెట్లతో పాటుగా 20వేల వాటర్ బాటిల్స్ కూడా విజయవాడకు తరలించారు. పట్టణంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అంగనవాడి కార్యకర్తలతో పాటుగా మెప్మా మహిళలు ఆహారం ప్యాకెట్లు తీసే సమయంలో ముందుండి పనిని చేశారు. సామాన్య స్థితికి వచ్చేంతవరకు తమ ఉచిత సేవలు అందుతాయని తెలిపారు. బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు.

రేషన్ దుకాణాలలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఇంకొల్లు పంచాయితీ పరిధిలోని రెండు రేషన్ దుకాణాలపై గత రాత్రి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. రేషన్ దుకాణం ఒకటి దుకాణం 41ల్లో అదనంగా బియ్యం ఉండటం గమనించారు. దుకాణం ఒకటిలో 33 క్వింటాళ్ల బియ్యం, దుకాణం 41లో, పది క్వింటాళ్ల బియ్యం అదనంగా ఉన్నట్లు ఎన్ఫోర్మెంట్ సురేష్ తెలిపారు. దుకాణ యజమానులపై శిక్ష కేసు నమోదుచేసి జాయింట్ కలెక్టర్ కోర్టులో వారిని హాజర పరుస్తున్నట్లు తెలిపారు. రేషన్ బియ్యం అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. పేదలకు రేషన్ బియ్యం అందజేయాలని సూచించారు. తనికీలో విఆర్ఓ సురేష్ పాల్గొన్నారు. గుర్తించిన అదనపు బియ్యాన్ని వేరే రేషన్ షాపులకు తరలించారు.

వరద బాధితులను ఆదుకోండి

- సిపిఎం జిల్లా కమిటీ పిలుపు
- ఒంగోలులో విరాళాల సేకరణ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

విజయవాడ వరద బాధితులను మానవతా దృక్పథంతో ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ పిలుపు నిచ్చింది. వరద బాధితులను ఆదుకోవాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం విరాళాలు సేకరించారు. ఒంగోలు గాంధీ రోడ్డు, ట్రంక్ రోడ్, బండ్లమిట్ట కేంద్రాలలో సిపిఎం కార్యకర్తలు విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు, కంకణాల ఆంజనేయులు, నగర కార్యదర్శి జి.రమేష్, జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనివాసులు, రమాదేవి, బాలకోటయ్య నగర కమిటీ సభ్యులు సయ్యద్ హుస్సేన్, తంబి శ్రీను, టి.మహేష్ , కొర్నెపాటి శ్రీనివాసరావు నగర నాయకులు కె.బాలచంద్రం జి.ఆదిలక్ష్మి, గోవిందమ్మ పాపని సుబ్బారావు, షేక్ అమీర్, హరి, భావన్నారాయణ, ప్రజాసంఘాల నాయకుడు సి.హెచ్. జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లకు పరిశీలిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

నేడు వరద ప్రాంతాల్లో సిఎం పర్యటన

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు, కలెక్టర్

ప్రజాశక్తి- వేమూరు

ముఖమంత్రి నారా చంద్రబాబు బాపట్ల జిల్లా వేమూరు నియోజక వర్గంలో గురువారం పర్యటించనున్నారు. వరద ప్రాంతాల్లో పరిస్థితిని సమీక్షించేందుకు సిఎం పర్యటించనున్నారు. ఈ సందర్భంగా వరద ముంపునకు గురైన గ్రామాల్లో పర్యటించి బాధితులతో మాట్లాడుతారు. వరద నష్టాన్ని పరిశీలిస్తారు. . వేమూరు నియోజక వర్గ పరిధిలోని కొల్లూరు భట్టిప్రోలు మండలాల్లో పర్యటించనున్నారు. వేమూరు మార్కెట్ యార్డు వద్ద హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేశారు. హెలప్యాడ్ ఏర్పాట్లను రెవెన్యూ, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ , విద్యుత్ శాఖా మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ , వేమూరు ఎమ్మెల్యే సభ్యులు నక్కా ఆనందబాబు, జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్ , కొల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు మైనేని మురళీకష్ణ , జనసేన పార్టీ సమన్వయ కర్త ఉస రాజేష్, వివిధ శాఖల అధికారులు మరియు సిబ్బంది, టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

చినగంజాం మత్స్యకారులు క్షేమం..

- కాకినాడ తీరానికి చేరుకున్న వైనం..
- ఫలించిన ఎమ్మెల్యే ఏలూరి కృషి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జీవనోపాధి కోసం చేపలవేటకు వెళ్లి తప్పిపోయిన చినగంజాం మత్స్యకారులు ఎట్టకేలకు కాకినాడ తీరానికి క్షేమంగా చేరుకున్నారు. విశాఖ సముద్రంలో బోటు తప్పిపోవడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఏలూరి బోటులో మత్స్యకారులను రక్షించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. మంత్రులు, జిల్లా కలెక్టర్, ఫిషరీస్ అధికారులతో పాటు కోస్ట్ గార్డ్‌తో సమన్వయం చేసి మత్స్యకారులను బయట తీసుకొచ్చేందుకు కషి చేశారు. బతుకుదెరువు కోసం ఈ నెల 23న చినగంజాం మండలం, మోటుపల్లి పంచాయతీ, రుద్రమంబాపురానికి చెందిన మత్స్యకారులు కొండూరి రాముడు, బసన్నగారి జయరాజు, కాటంగారి బాబురావు, ఆవల మునియ్యలతో పాటు ఆరుగురు వ్యక్తులు జీవనోపాధి నిమిత్తం చెన్నై నుండి విశాఖపట్నంకు శ్రీ మహాలక్ష్మి ఐరన్ బోటులో



కాకినాడ తీరానికి చేరిన మత్స్యకారులు

చేపల వేటకు వెళ్లారు. గత నాలుగు రోజుల క్రితం విశాఖపట్టణానికి 502 నాటికల్ మైళ్ల దూరంలో బోటు ఇంజను దెబ్బ తినడంతో సముద్రం మధ్యలో ఆగిపోయింది. ఈ విషయాన్ని తోటి బోటు వారు బోటు యజమానికి సమాచారం అందించారు. యజమాని మత్స్యకార కుటుంబాలకు ఈ విషయాన్ని వెల్లడించారు. వెంటనే వారు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. ఆయన రెవెన్యూ, హెూం మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత దష్టికి తీసుకెళ్లి వారిని సురక్షితంగా తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణమే స్పందించిన మంత్రులు రెవెన్యూ, కోస్ట్ గార్డ్, కమాండ్ కంట్రోల్, మత్స్య శాఖ అధికారులను అప్రమత్తం చేశారు. కాకినాడ, విశాఖ కోర్టు అధికారులకు సమాచారం అందించారు. రంగంలో దిగిన కోస్ట్ గార్డ్స్ గాలింపు చర్యలు చేపట్టి విశాఖపట్నం సముద్రతీరంలో 52 నాటికల్ మైళ్ల దూరంలో బోటు ఉన్నట్లు గుర్తించారు. వెంటనే రెండోరోజు బోటు మరమ్మత్తులు చేయించి మూడో రోజు అర్ధరాత్రికి కాకినాడ తీరానికి చేర్చేలా చర్యలు చేపట్టారు. కాకినాడ తీరానికి చేరుకున్న మత్స్యకారులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకి ఫోన్ చేసి కతజ్ఞతలు తెలిపారు. మత్స్యకారులు క్షేమంగా కాకినాడ సముద్ర ఒడ్డుకు చేరుకోవడంతో మత్స్యకార కుటుంబాలు ఆనందం వ్యక్తం చేశారు. తమ కుటుంబసభ్యులను రప్పించేందుకు కషి చేసిన మంత్రులు అనగాని సత్యప్రసాద్, హోంమంత్రి వంగలపూడి అనితకు మత్స్యకార కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి : ఎస్పి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

వినాయక చవితి పండుగ సందర్భంగా పందిర్లు, మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు జరుపుకోవాలనుకునేవారు తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి అనుమతి పొందాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు పాటించవలసిన నిబంధనలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, సింగిల్ విండో విధానం ద్వారా దరఖాస్తు చేసుకుని అనుమతులు పొందే విధానం గురించి ఎస్పీ బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు.



నిబంధనలు ఇలా..

పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా ప్రాంతాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు నిర్వహించ దలచినవారు ముందస్తుగా 5 లేదా అంతకన్నా ఎక్కువ మందితో కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. పంచాయతీ,మున్సిపాలిటీ, నగర పాలక సంస్థ, ప్రయివేట్ స్థలాలలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకుంటే సంబంధిత స్థల యజమాని లేదా సంబంధిత విభాగపు అధికారుల నుండి తప్పనిసరిగా అనుమతి పొందాలి. అగ్నిమాపక, విద్యుత్ శాఖలు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా పందిళ్ళు,మంటపాల వద్ద ఇసుక, నీళ్ళను ఏర్పాటు చేసుకోవాలి. పందిళ్లు,మంటపాలలో అగ్నిప్రమాదాలు జరుగకుండా జాగ్రతలు తీసుకోవాలి. ఎటువంటి షార్ట్ సర్క్యూట్ కు అవకాశం ఇవ్వకుండా వైరింగ్ జాగ్రత్తగా చేయించుకోవాలి. ప్రకాశవంతమైన లైట్ల వినియోగంలో జాగ్రత వహించాలి. వినాయక విగ్రహాల పందిళ్లు ఏర్పాటు చేసే ప్రదేశాలలో ప్రజలకు గాని, ట్రాఫిక్ కు గాని ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలి. ఎక్కువ శబ్ద కాలుష్యం చేసే స్పీకర్లను ఉపయోగించరాదు. ఉదయం 6:00 గంటల నుండి రాత్రి 10.00 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలి, ఆతరువాత స్పీకర్లు వినియోగించరాదు, ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించరాదు. మండపాలలో హుండీలు, విలువైన వస్తువులు పెట్టుకున్నట్లయితే వాటి పూర్తి బాధ్యత కమిటీ వారే తీసుకోవాలి. అక్కడ తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. రాత్రి వేళల్లో మంటపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ ప్రతినిధులు కాపలా ఉండాలి. వినాయకుని నిమర్జన ఊరేగింపు నిర్వహించే తేది,వెళ్లే మార్గం ముందుగానే పోలీస్ లకు తెలియజేయాలి.

గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రజాశక్తి-చీమకుర్తి

సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న గ్రానైట్ పాలీషింగ్ పరిశ్రమను గట్టెకించడానికి త్వరలో బయ్యర్లుతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు గ్రానైట్ పాలిషింగ్ యూనిట్ల యజమానుల సంఘాల సంయుక్త సమావేశంలో తీర్మానించారు. రామతీర్థంలోని విటిసి సెంటర్‌లో చీమకుర్తి, ఆర్ఎల్‌పురం, బూదవాడ, ఏలూరురోడ్డు యజమానుల సంఘాల సంయుక్త సమావేశం బుధవారం నిర్వహిం చారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించారు. ప్రతి ఆదివారం యూనిట్లకు సెలవు పాటించాలని, ఫాక్టరీలలో వేస్టు మెటీరియల్ ఎడ్జ్ కటింగ్ మిషన్ల వారికి అమ్మరాదని తీర్మానించారు. ఫ్యాక్టరీల వారే ఎడ్జ్ కటింగ్ చేసుకొని అమ్మకాలు చేయాలని నిర్ణయించారు. శ్లాబ్ సిష్టమ్‌లోకి వెళ్ళని యజమానులు వెళ్ళాలని తీర్మానించారు. త్వరలో బయ్యర్లతో సమావేశం ఏర్పాటు చేసి గిట్టుబాటు ధరపై చర్చించి తగు నిర్ణయాలు చేయాలని, కార్యాచరణ రూపొందించుకోవాలని నిర్ణయించారు. యూనియన్లు సంయుక్తంగా తీసుకునే నిర్ణయాలను ,ప్రతి యజమాని తప్పక పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి ఏరియా పాలిషింగ్ యూనిట్ల యజమానుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కాట్రగడ్డరమణయ్య, నూకల సురేంద్రకుమార్,ఉపాధ్యక్షులు ఎస్‌కె అహమ్మద్‌బాషా, గౌరవాధ్యక్షులు గోగినేని నాగయ్య, చిన్నపురెడ్డిమస్తాన్‌రెడ్డి, జిల్లా ప్రతినిధి కందిమళ్ళ గంగాధరరావు, ఆర్ఎల్‌పురం యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు మలినేని వెంకటేశ్వర్లు, రాము, సురేష్,బూదవాడ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు లగడపాటి శ్రీనివాసరావు, మేదరమెట్ల భీమన్న, సత్యం,ఏలూరురోడ్డు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సుబ్బారావు, సురేష్, యూనియన్ ప్రతినిధులు అప్‌సాలేహా,బ రఫీ ఫరీఫ్,ఆర్‌కె రామకృష్ణ,500 మంది యజమానులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న యజమానులు

ప్రజాశక్తి

ప్రజాశక్తి

ఉపాధ్యాయ దినోత్సవ

ప్రత్యేక అనుబంధం

ప్రకాశం/బాపట్ల | 8 పేజీలు | 5 సెప్టెంబర్, 2024 | Advt feature

ఉపాధ్యాయుల సమస్యలపై ప్రత్యేక దృష్టి



- ముగిసిన సర్దుబాటు ప్రక్రియ
- తీరనున్న సబ్జెక్టు టీచర్ల కొరత
- పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణతకు కృషి
- ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
- జిల్లా విద్యా శాఖాధికారి డి.సుభద్ర వెల్లడి

4లో

విద్యారంగంపై

సమగ్ర చర్చ అవసరం



- కె.ఎస్.లక్ష్మణరావు,
శాసన మండలి సభ్యులు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ కూటమి విజయం సాధించడంతో విద్యారంగంలో మార్పులపై చర్చ ప్రారంభమైంది. ఎన్నికల ప్రచార సమయంలో విద్యారంగ మార్పులపై చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ అనేక హామీలు ఇచ్చారు. గత ఐదు సంవత్సరాలుగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైసిపి ప్రభుత్వం నాడు- నేడు పనుల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం మొదలైనవి చేసినప్పటికీ, విద్యారంగంలో సమగ్ర, నిర్మాణాత్మక దృక్పథం లేకుండా వ్యవహరించింది. ఉపాధ్యాయుల పట్ల వ్యతిరేక దృక్పథంతో వ్యవహరించి వారిని దూరం చేసుకున్నది. తనిఖీల పేరుతో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఉపాధ్యాయులను భయబ్రాంతులను చేశారు. ఉపాధ్యాయులపై యాప్‌ల భారం మోపారు. ఈనేపథ్యంలో విద్యారంగంలో చేపట్టాల్సిన చర్యలపై సమగ్రంగా విద్యావేత్తలు, ఎమ్మెల్సీలు, మేధావులు, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలి.

ప్రైవేటీకరణను అదుపు చేయాలి

ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్యారంగం 90 శాతం, ఇంటర్ విద్య 80 శాతం ఇప్పటికే కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ చెందాయి. పాఠశాల విద్యలో 74 లక్షల మంది పిల్లలు చదువుతూ ఉండగా, 39 లక్షలు ప్రభుత్వ పాఠశాలలలో, 36 లక్షలు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలలో చదువుతున్నారు. కుటుంబాలు విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయి. కుటుంబ ఆర్థిక స్తోమత పెరిగితే పిల్లలను వెంటనే ప్రభుత్వ పాఠశాల నుండి ప్రైవేటు పాఠశాలలో చేర్పిస్తున్నారు. 'అమ్మఒడి' పథకం ప్రైవేటు పాఠశాలలకు ఏంతో ఉపయోగపడింది. ప్రభుత్వ పాఠశాలలను మౌలిక వసతులతో ఆకర్షిణీయంగా తీర్చిదిద్దాలి. కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల నియంత్రణకు కఠినమైన చర్యలు చేపట్టాలి.

డిఎస్‌సి నోటిఫికేషన్ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డిఎస్‌సి నోటిఫికేషన్‌కు నూతన ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. 2019 – 2024 మధ్య వైసిపి ప్రభుత్వం ఒక్క డిఎస్‌సి నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదు. రాష్ట్రవాప్తంగా వివిధ పాఠశాలలలో 25వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఒత్తిడి చేయటం వలన ఎట్టకేలకు 6,100 పోస్టులతో డిఎస్‌సి నోటిఫికేషన్‌ను వైసిపి ప్రభుత్వం విడుదల చేసింది. అయితే డిఎస్‌సి పరీక్ష జరగలేదు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు మెగా డిఎస్‌సి నోటిఫికేషన్‌పై సంతకం చేస్తానని ప్రకటించారు. గతంలో ఇచ్చిన 6100 పోస్టులు, ప్రస్తుత మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ పోస్టులకు కలిపి ఒకే డిఎస్‌సి నిర్వహించాలి. అభ్యర్థులకు వయోపరిమితి కూడా పెంచాలి.

జీవో నెంబర్ 117 రద్దు – తరగతుల విలీనం రద్దు

వైసిపి ప్రభుత్వం జీవో నంబర్ 117, 3, 4, 5, తరగతుల ▶ 2లో

పోటీతత్వమే ఉత్తమ ఫలితాలకు కారణం

మండల విద్యాశాఖ అధికారులు నాగభూషణం, వీరాంజనేయులు

ప్రజాశక్తి-పంగులూరు

పంగులూరు మండలంలోని పాఠశాలల మధ్య, ఉపాధ్యాయుల మధ్య, సబ్జెక్టు టీచర్స్ మధ్య పోటీ ఉండటం వలన, టీం వర్క్ బాగా జరిగి ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని మండల విద్యాశాఖ అధికారులు కే .నాగభూషణం, జి. వీరాంజనేయులు అన్నారు. మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం ప్రత్యేక సంచిక కోసం "ప్రజాశక్తి"తో మాట్లాడుతూ, మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని, జిల్లాలోనే విద్యాపరంగా పంగులూరు మండలం ఆదర్శవంతమైన మండలంగా నిలిచిందని తెలిపారు. ఈ సంవత్సరం 10వ తరగతిలో 550 మార్కులకు పైబడి 17 మందికి వచ్చాయని, 500 మార్కులకు పైబడి 30 మంది విద్యార్థులు సాధించారని చెప్పారు.ఈ సంవత్సరం హైయెస్ట్ మార్కులు 587 అని తెలిపారు. గత సంవత్సరం 96 శాతం 10వ తరగతి ఫలితాలు మండలంలో వచ్చాయని, గతంలో ఇంకా బాగా వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయని అన్నారు. మండలం మొత్తం మీద మొత్తం 42 పాఠశాలలు ఉన్నాయని అందులో ఆరు ఉన్నత పాఠశాలలు, ఆరు ప్రాథమికోన్నత పాఠశాలలు, 32 ప్రాథమిక పాఠశాలలు





ఉన్నాయన్నారు. ఈ పాఠశాలల్లో 202 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని చెప్పారు.ఇందులో మొత్తం 3600 మంది విద్యార్థులు చదువుతున్నారని చెప్పారు. ఉన్నత పాఠశాలల్లో 2000 మంది, ప్రాథమిక పాఠశాలల్లో వెయ్యి మంది, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 600 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని నాగభూషణం, వీరాంజనేయులు తెలిపారు. ఈ సంవత్సరం కొండ మంజులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నారని, ముప్పవరం లోని హైస్కూల్లో విద్యార్థులు తక్కువగా ఉన్నారని చెప్పారు. విద్యాపరంగా అనేక పోటీ పరీక్షల్లో మండలంలోని విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని చెప్పారు. మండలంలోని ఏడు పాఠశాలల నుండి ప్రతి సంవత్సరం విద్యార్థులు ఎన్ ఎంఎం ఎస్ పరీక్షకు హాజరవుతున్నారని చెప్పారు. 2019 సంవత్సరంలో జిల్లాలోని ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఎన్ఎంఎంఎస్ సీట్లు 27 రాగా, వాటిలో పంగులూరు మండలంలోనే 17 సీట్లు వచ్చాయని చెప్పారు. ఇటీవల ఒక సంవత్సరం మండలంలో 55 మందికి ఎన్ఎంఎంఎస్ సీట్లు వచ్చాయని చెప్పారు. మండలంలో నాడు నేడు పనులు 90 శాతం పూర్తయ్యాయని, పెయింటింగ్ పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని చెప్పారు. అయినా భవనాలు మొత్తం పనిలోకి వచ్చాయని చెప్పారు. నాడు నేడు పేస్-2 లో4.7 కోట్లు మంజూరు కాగా ఇప్పటికే 3.5 కోట్ల రూపాయల కు సంబంధించి పనులు పూర్తయ్యాయని ,మరో కోటి రూపాయల పని జరగాల్సి ఉందని చెప్పారు. పాఠశాలలను శుభ్రం చేసే ఆయాలకు ఆరు నెలల నుండి జీతాలు లేవని" ప్రజాశక్తి "తెలియజేయగా, ఆరు నెలలుగా జీతాలు రాని మాట వాస్తవమేనని, గతంలో అమ్మఒడి నుండి ఒక్కో విద్యార్థికి 2 వేల రూపాయలు చొప్పున తీసి, వాటిని ఆయాలకు జీతాలుగా ఇచ్చే వారిని, అయితే ఇప్పుడు తల్లికి వందనం నిధులు రాకపోవడం వలన ప్రభుత్వం జీతాలు ఇవ్వలేకపోయి ఉంటుందని నాగభూషణం, వీరాంజనేయులు తెలిపారు.

విద్యారంగంపై సమగ్ర చర్చ అవసరం

(మొదటి పేజీ తరువాయి)

విలీనం ద్వారా పాఠశాల విద్యకు ఉరితాడు బిగించింది. ప్రాథమిక పాఠశాలలోని 3, 4, 5 తరగతులను హైస్కూళ్లలో విలీనం చేయడం ద్వారా ప్రాథమిక పాఠశాలలు సంక్షోభంలో పడ్డాయి. కిలోమీటరు లోపు పాఠశాలలను తొలిదశలో ఆ విధంగా విలీనం చేశారు. దీంతోపాటు జీవో నంబర్ 117 ద్వారా రేషనలైజేషన్ పేరుతో ఉపాధ్యాయులపై పనిభారాన్ని పెంచారు. హైస్కూళ్లల్లో ఒకే మీడియం - ఇంగ్లీషు మీడియం మాత్రమే కొనసాగించటం వలన ఉపాధ్యాయ పోస్టులు గణనీయంగా తగ్గిపోయాయి. ఈ చర్యల వలన షుమారు 10వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు రద్దయ్యాయి. రాష్ట్రంలో 12వేలకు పైగా ప్రాథమిక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయి. 34వేలకు పైగా ఉన్నత ప్రాథమిక పాఠశాలలలో షుమారు 18వేల పాఠశాలల్లో పాఠశాలకు సరాసరిని 20 మంది పిల్లలు మాత్రమే ఉన్నారు. ఈ సంఖ్య పాఠశాలల దయనీయ స్థితిని తెలియచేస్తున్నది. నూతన ప్రభుత్వం జీవో నంబర్ 117 రద్దు చేయాల్సిన అవసరం ఉంది.

సిలబస్‌పై అస్పష్టత - మీడియం

వైసిపి ప్రభుత్వం పాఠశాలలలో అనుసరించాల్సిన సిలబస్‌పై అస్పష్టమైన వైఖరి చేపట్టింది. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో స్టేట్ సిలబస్ ఉండేది. స్టేట్ సిలబస్‌ను రద్దుచేసి అన్ని పాఠశాలలలో సిబిఎస్ఇ సిలబస్‌ను ప్రవేశపెట్టింది. సిబిఎస్ఇ బోర్డు నుండి వెయ్యి పాఠశాలలకు అనుబంధ (అఫిరియేషన్) అనుమతి తీసుకున్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి 10వ తరగతి వరకు అన్ని పాఠశాలలలో సిబిఎస్ఇ సిలబస్ ఉంటుందని ప్రకటించి, పాఠ్యపుస్తకాలు ప్రచురించారు. గత ఆరు నెలలుగా ప్రభుత్వం సిలబస్‌లో మార్పులు తెచ్చి ఐబి సిలబస్ ప్రవేశపెడతామని ప్రకటనలు చేసింది. ఈ అస్పష్టతను తొలగించాల్సిన బాధ్యత నూతన ప్రభుత్వంపై ఉంది.

వైసిపి ప్రభుత్వం పాఠశాలలలో తెలుగుమీడియం పూర్తిగా తొలగించి, ఇంగ్లీషు మీడియం మాత్రమే కొనసాగించినది. ఈ మేరకు నిర్ణయాలు చేసి అమలు పరచింది. నూతన ప్రభుత్వం పిల్లలకు స్వేచ్ఛ ఉండేవిధంగా రెండు మీడియాలు కొనసాగే విధంగా నిర్ణయాలు చేయాలి.

ప్రైవేటు ఉపాధ్యాయుల దుస్థితి

రాష్ట్రంలో సుమారు 15వేల ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలలో 1.20 లక్షల మంది ఉధ్యాయులు పని చేస్తున్నారు. వారికి సెలవులు ఉండవు. పిల్లలను పాఠశాలలలో చేర్పించటానికి ఇంటింటికీ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. కరోనా సమయంలో వీరు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ కోసం నూతన ప్రభుత్వం ఒక చట్టం చేయాలి. ఈ చట్టం ద్వారా ఉద్యోగ భద్రత కల్పించడమే కాక, సెలవులు, పిఎఫ్, హెల్త్‌కార్డులు వంటి సౌకర్యాలు కల్పించాలి. పనిచేసే ఉపాధ్యాయులకు ఎవరికైనా అర్హతలు లేనట్లయితే అర్హతలు పెంచుకోవడానికి సమయం ఇవ్వాలి. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలలో పనిచేసే ఉపాధ్యాయులను కూడా ఉద్యమాల ద్వారా ఉపాధ్యాయ సంఘాలు సంఘటిత పరచాల్సిన అవసరం ఉంది.

ఉన్నత విద్యారంగం

రాష్ట్రంలో గత ఐదేళ్లుగా అనుసరించిన విధానాలవలన, ముఖ్యంగా ఉన్నత విద్యామండలి విధానాలవలన ఉన్నత విద్యారంగం సంక్షోభంలో ఉంది. రాష్ట్రంలో ప్రభుత్వ యూనివర్సిటీలలో 5వేల అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గత ఐదేళ్లలో ఒక్క పోస్టును కూడా భర్తీ చేయలేదు. అదే సమయంలో ప్రైవేటు యూనివర్సిటీలు, డీమ్డ్‌యూనివర్సిటీల సంఖ్య విపరీతంగా పెరుగుతూ పెద్దఎత్తున విద్యా వ్యాపారం చేస్తున్నాయి. ప్రైవేటు, డీమ్డ్ యూనివర్శిటీలలో రిజర్వేషన్లు, సామాజిక న్యాయం ఉండదు. క్రమంగా వాటి సంఖ్య పెరుగుతున్నది. ఇటీవల అపోలో యూనివర్సిటీ, మోహన్‌బాబు యూనివర్సిటీ, గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ, ఆదిత్య యూనివర్సిటీలు కొత్తగా ఏర్పడ్డాయి. విజయవాడలో సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ డీమ్డ్ యూనివర్సిటీగా మారింది.

ఏమి జరగాలి?

నూతన ప్రభుత్వం గుడ్డిగా ప్రైవేటీకరణవైపు అడుగులు వేయకుండా పాఠశాల విద్య, ఇంటర్ విద్య, డిగ్రీ విద్య, యూనివర్సిటీ విద్యా రంగాలలో మార్పులపై అందరితో సమగ్రంగా చర్చించి నిర్ణయం చేయాలి.

విద్యార్థుల భవిష్యత్తు కోసం

తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి


ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఖాదర్‌బాషా

ప్రజాశక్తి-పొదిలి

మారుతున్న సమాజంలో నేటి విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని రిటైర్డ్ విశ్రాంత ఉపాధ్యాయులు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత షేక్ ఖాదర్ బాషా అన్నారు. మాతభాషా దినోత్సవ సందర్భంగా ఆయన ప్రజాశక్తి మాట్లాడుతూ తెలుగు భాష అంతరించిపోతున్న ఈ దశలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మాతభాషను అభివద్ధి చేస్తూ దాని ద్వారా మిగిలిన భాషలను కూడా నేర్చుకోవాలన్నారు. పాఠశాల, కళాశాల స్థాయిలో విద్యార్థులను ప్రతిరోజు తల్లిదండ్రులు వారి దినచర్యను గమనించాలని సూచించారు. మారుతున్న నేటి పరిస్థితుల్లో మనస్తత్వ శాస్త్ర అధ్యయనం ప్రకారం పిల్లల మనస్తత్వాన్ని తల్లిదండ్రులే గమనించాలని విజ్ఞప్తి చేశారు. కరోనా తరువాత పరిస్థితులను పరిగణలోకి తీసుకుని విద్యార్థికి, ఉపాధ్యాయుడికి ఆన్‌లైన్ తరగతుల పేరుతో అంతరం పెరిగిందన్నారు. ఈ సమయంలోనే విద్యార్థులను తల్లిదండ్రులు గారాబంగా పెంచడానికి అలవాటుపడటంతో ఈ అంతరం మరింత పెరిగి సామాజిక మాధ్యమాల వైపు మళ్లుతున్నారన్నారు. ఈ పరిస్థితులను అదుపు చేయడానికి తల్లిదండ్రులు కుటుంబం-బాధ్యత, పిల్లల అభ్యున్నతికి పాటుపడేలా కరోనా పూర్వపు స్థితికి తీసుకువచ్చేందుకు చొరవ చూపాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను గమనిస్తే ఇప్పటికే విద్యార్థులు, యువత సామాజిక మాధ్యమానికి బానిసలై అనేక నేరాలు, ఘోరాలకు పాల్పడుతున్న సంఘటనలు ఉన్నాయన్నారు. కావునా విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు తర్వాత మిగిలిన వారు బాధ్యత తీసుకుంటారన్నారు. విద్యార్థులకు దశ్య శ్రవణ విధానంలో బోధనోపకరణాలు ఉపయోగించి వారి మనసులో నేర్చుకునేది నాటుకునేలా శాస్త్రంగా ఉండిపోయేలా విద్యాభ్యాసం జరగాలన్నారు. ప్రతి విద్యార్థిని ఉపాధ్యాయుడు తనదైన శైలిలో మనస్థత్వాన్ని అన్వయించుకుని బోధన చేయడం ఎంతో అవసరమన్నారు. ప్రతి విద్యార్థి విద్యార్థి దశలో తన బాధ్యతను పట్టుదలతో నిర్వర్తించడం ద్వారా మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు.







ఉపాధ్యాయుల సమస్యలపై ప్రత్యేక దృష్టి

- ముగిసిన సర్దుబాటు ప్రక్రియ
- తీరనున్న సబ్జెక్టు టీచర్ల కొరత
- పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణతకు కృషి
- ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
- జిల్లా విద్యా శాఖాధికారి డి.సుభద్ర వెల్లడి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా విద్యా శాఖాధికారి డి.సుభద్ర పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు ఉండాలనే నిబంధనను ఆధారం చేసుకొని ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను విజయవంతంగా ముగించామన్నారు. తద్వారా ఆయా పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత తీరనుందన్నారు. జిల్లాలో పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ఉపాధ్యాయులకు డిఇఒ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, సర్దుబాటు ప్రక్రియ, పదో తరగతిలో ఉత్తీర్ణత ప్రణాళికలను డిఇఒ ప్రజాశక్తికి వివరించారు. అవన్నీ ఆమె మాటల్లోనే...

పాఠశాల విద్య శాఖ, కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు జిల్లాలోని జడ్పీ, మున్సిపల్, ఇతర యాజమాన్యాల పరిధిలోని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాం. గతంలో నాడు- నేడు పథకంలో పాఠశాలల రూపురేఖలు మారాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహం చూపుతున్నారు. జిల్లాలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టాం, జిల్లాలోని చాలా ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. ఇదే క్రమంలో విద్యలో నాణ్యతా ప్రమాణాలు పెంచేందుకు చర్యలు చేపడుతున్నాం.



డిఇఒ సుభద్ర

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చర్యలు

జిల్లాలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాం. ఉపాధ్యాయ సంఘాలు సమస్యలపై ఇచ్చిన వినతిపత్రాలు పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. ఇందుకు సంబంధించి ఉప విద్యా శాఖాధికారులు, మండల విద్యా శాఖాధికారులకు ఆదేశాలిచ్చాం.

ముగిసిన సర్దుబాటు ప్రక్రియ

పాఠశాల విద్య సంచాలకులు(స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్) ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు ఉండాలనే నిబంధనతో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను 99 శాతం పూర్తి చేశాం. ఉపాధ్యాయ సంఘాలు ఇచ్చిన అభ్యంతరాలను దృష్టిలో ఉంచుకొని మండల స్థాయి, డివిజన్ స్థాయిలో సర్దుబాటు ప్రక్రియను చేపట్టాం.వర్క్ అడ్జస్టమెంట్‌లో భాగంగా జిల్లా పరిషత్ స్కూలులో సర్దుబాటును జడ్పీ స్కూల్స్‌లో, మున్సిపల్ హైస్కూల్‌లో సర్దుబాటు ప్రక్రియను ఆ హైస్కూల్స్ పరిధిలో పూర్తి చేశాం. స్పౌజ్ ఉపాధ్యాయుల సర్దుబాటును విద్యా శాఖ పరిధిలోనే చేపట్టాం. సెప్టెంబర్ 6 తరువాత ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు ఉండనున్నారు. ఉర్దూ పోస్టులను కూడా సర్దుబాటు చేయగలిగాం.

100 శాతం ఉత్తీర్ణతకు కృషి

జిల్లాలో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు మొత్తం 2,73,328 మంది విద్యార్థులు నమోదై ఉన్నారు. వీరిలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు 1,17, 793 మంది ఉన్నారు. జిల్లాలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు(ప్రభుత్వ, ప్రైవేట్, అన్ని యాజమాన్యాలు కలిపి) 31,594 మంది ఉన్నారు. జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణతను సాధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు సెప్టెంబర్ నెలాఖరు నాటికి సిలబస్ పూర్తి చేసి అక్టోబర్ నుంచి పునశ్చరణ తరగతులు ప్రారంభిస్తాం. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారికి అదనపు తరగతులు నిర్వహించేలా ఆదేశాలిచ్చాం. గత ఏడాది పదో తరగతి పరీక్షా ఫలితాలలో 3వ స్థానం సాధించాం. ఈ ఏడాది ప్రకాశం జిల్లాను మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయనున్నాం.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. విశేష సేవలందించిన 62 మందికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ఇచ్చి సత్కరించనున్నాం. ఇందులో ప్రధానోపాధ్యాయులు 10 మంది, స్కూలు అసిస్టెంట్లు 19 మంది, పిజిటిలు నలుగురు, ఎస్‌జిటిలు 29 మంది ఉన్నారు. గురువారం మీకోసం సమావేశ మందిరంలో గురువారం జరిగే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించి అవార్డులు ప్రదానం చేయనున్నాం. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

విద్యాభివృద్ధే ధ్యేయంగా ఉచితంగా విద్యాబోధన

ఉద్యోగ విరమణ చేసినా పాఠాలకు విశ్రాంతి ఇవ్వని ఉపాధ్యాయులు

ప్రజాశక్తి- సిఎస్ పురంరూరల్

మూడు దశాబ్దాలకు పైగా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేశారు, ఎంతోమంది విద్యార్థులకు విద్యను బోధించి విద్యావంతులను చేశారు, ఉద్యోగ విరమణ చేసినా వారి పాఠానికి మాత్రం విశ్రాంతి లేదంటూ ప్రభుత్వ పాఠశాలలలోని విద్యార్థులకు ఉచితంగా విద్యను బోధిస్తూ ముందుకు సాగుతున్నారు ఇద్దరు ఉపాధ్యాయులు. వారే సిఎస్పురం మండలం, సి నాగులవరం గ్రామానికి చెందిన హస్తి వీరాంజనేయులు, సింగరాయకొండ మండలం, ఊళ్ళ పాలెం గ్రామానికి చెందిన రంగని వెంకటేశ్వర్లు (ఆర్ వి).

సిఎస్పురం మండలంలోని సి నాగులవరం గ్రామానికి చెందిన హస్తి వీరాంజనేయులు బిఏ, బిఈడి చేసి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా 38 సంవత్సరాల పాటు విద్యార్థులకు విద్యాబోధన చేశాడు. వీరాంజనేయులు కషిని గుర్తించిన ప్రభుత్వం 2020లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసి అవార్డును అందజేశారు. తాను విద్యనభ్యసించిన సి నాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ గత జనవరిలో ఉద్యోగ విరమణ చేశారు. ఉద్యోగ విరమణ చేశారే కానీ విద్యా బోధనకు మాత్రం విశ్రాంతిని ఇవ్వలేదు. తాను పదవీ విరమణ చేసిన సి నాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే సోషల్ ఉపాధ్యాయుడు గానే కొనసాగుతూ విద్యార్థులకు ఉచితంగా విద్యను బోధిస్తున్నారు.

విద్యాబోధనతో పాటు పాఠశాల అభివృద్ధికి కృషి

హస్తి వీరాంజనేయులు ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు విద్యను బోధించడంతోపాటు తమ పాఠశాల అభివద్ధికి కషి చేశారు. తమ పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా అభివద్ధి చెందడానికి వీరాంజనేయులు కషి చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. 2015 నుంచి తమ పాఠశాలలో చదువులో ప్రతిభ కనబరిచిన పదవ తరగతి విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేస్తున్నారు. పాఠశాలలో చదువుతున్న 20 మంది క్రీడాకారులకు 15 వేలు వెచ్చించి క్రీడా దుస్తులు అందజేశారు. 25 వేలు వెచ్చించి పాఠశాల కార్యాలయం ముందు, తరగతి గదుల ముందు ప్రాంగణంలో మొక్కలు నాటించి పచ్చదనం పెంపొందించారు. 10 వేలు వెచ్చించి విద్యార్థినులకు ఇబ్బందులు తలెత్తకుండా పాఠశాల మరుగుదొడ్లను ఆధునీకరించి పైపులైన్ వేయించారు. దాతల సహకారంతో పాఠశాల ప్రాంగణంలో కళా వేదిక, సరస్వతి విగ్రహం ఏర్పాటు చేయించారు. 15 వేలు ఖర్చుతో జిరాక్స్ మిషన్ కొనుగోలు చేసి పాఠశాలలో ఏర్పాటు చేశారు. అలాగే 10 వేలు ఖర్చు తో గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు ప్రధాన గేటును ఏర్పాటు చేశారు. తమ పాఠశాలలో విద్యను అభ్యసించిన మండలంలోని కే అగ్రహారం గ్రామానికి చెందిన పాశం గురువారెడ్డి ఒంగోలులో పాలిటెక్నిక్ విద్యనభ్యసించేందుకు ఆర్థిక సహాయం చేస్తున్నారు. తమ పాఠశాలలో సాంఘిక శాస్త్రం పోస్ట్ భర్తీ అయ్యేవరకు తాను ఉచితంగా బోధన సాగిస్తానని వీరాంజనేయులు మాస్టారు చెబుతున్నారు



వీరాంజనేయులు, ఆర్.వెంకటేశ్వర్లు

ఉచితంగా విద్యా బోధన

విద్యార్థులు విద్యలో వెనుకబడి పోకూడదనే ఉద్దేశంతో ఉచితంగా విద్యాబోధన చేస్తున్నట్లు ఉద్యోగ విరమణ చేసిన రంగని వెంకటేశ్వర్లు (ఆర్.వి) చెబుతున్నారు. సింగరాయకొండ మండలం, ఊళ్ళ పాలెం గ్రామానికి చెందిన రంగని వెంకటేశ్వర్లు(ఆర్.వి) ఎంఏ ఆంగ్లం, ఎంఏ అప్లైడ్ అర్థశాస్త్రం, ఎంఈడి చదివారు. 33 సంవత్సరాల పాటు ఉపాధ్యాయుడిగా పనిచేసి 2018లో స్వగ్రామమైన ఊళ్ళ పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్లం ఉపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణ చేశారు. అప్పటినుండి సింగరాయకొండ ప్రాంతంలో పలు ప్రభుత్వ పాఠశాలలలో, ట్యూషన్ లలో ఉచితంగా ఆంగ్లం బోధిస్తున్నారు. ఆయన సతీమణి వెంకట సుబ్బమ్మ 20201లో మండలంలోని గుంతచెన్నంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు ఎస్ఎ తెలుగు ఉపాధ్యాయినిగా బదిలీపై వచ్చారు. దీంతో మండలానికి వచ్చిన ఆర్ వి మాస్టారు ఆంగ్ల ఉపాధ్యాయుల కొరత ఉండడాన్ని గుర్తించి ఆంగ్లంలో విద్యార్థులు వెనుకబడిపోతారని ఉదేశంతో ఉచితంగా ఆంగ్లం బోధించేందుకు ముందుకు వచ్చారు. మండలంలోని శీలంవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత ప్లస్ టు పాఠశాలలో ఇంటర్మీడియట్ మరియు పదవ తరగతి విద్యార్థులకు, అరివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు రెండు సంవత్సరాలుగా ఆంగ్లం పాఠాలను బోధిస్తున్నారు. గుంతచన్నపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో 6, 7 తరగతుల విద్యార్థులకు మూడేళ్ల నుంచి ఆంగ్లం పాఠాలు బోధిస్తున్నారు. విద్యార్థులు ఆంగ్లంలో వెనుకబడి పోకూడదనే ఉద్దేశంతో తాను ఉచితంగా బోధిస్తున్నానని, తన వద్ద ఉన్న విజ్ఞానం పదిమందికి పంచడంలో తనకు తప్తిగా ఉంటుందంటూ ఆర్ వి మాస్టారు చెబుతున్నారు. తన వద్ద విద్యను అభ్యసించిన విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే విధంగా అభివద్ధి చెందితే అంతకంటే ఆనందం ఇంకేముంటుంది అంటున్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక

ప్రజాశక్తి - తర్లుపాడు


ముత్తోజు సుధాకర్


రాహేలమ్మ

మండల కేంద్రమైన తర్లుపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తోజు సుధాకర్, మండలంలోని మీర్జాపేట మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పులుకూరి రాహేళమ్మలను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా మండల ప్రాథమిక పాఠశాలల తరపున చెరువు కింది పల్లె నుంచి దానమ్మ, గానుగ పెంట నుంచి నీరజ, రోలుగుమ్పాడు నుంచి నారాయణ, రోలుగుంపాడు ముత రాసి కాలనీ నుంచి భారతీదేవి, తర్లుపాడు నుంచి విజయ, నాగేండ్ల ముడుపు నుంచి రఫీ, తరలిపాడు ఉర్దూ పాఠశాల నుండి అస్రాఫ్ వళి, నాదేండ్ల ముడుపు బీసీ కాలనీ నుండి ఇందిరా ప్రసన్నకుమారి, చెరువుకింది పల్లి నుండి శైలజ, పోతలపాడు నుండి వెంకటేశ్వర్లు, మేకల వారి పల్లి నుండి కాశయ్యలను ఎంపిక చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా పోతలపాడు నుండి సీమోను, చెన్నారెడ్డి పల్లి నుంచి హేమలత, నాగేండ్ల ముడుపు నుంచి రవణయ్య, తుమ్మల చెరువు నుంచి ఉదయ్ కుమార్, మీర్జా పేట నుంచి కృష్ణారెడ్డి, కలుజువలపాడు నుంచి పోలయ్య, తాడివారిపల్లి నుంచి మహమ్మద్ రఫీ, తర్లుపాడు నుండి శోభారాణి, నాగేండ్ల ముడుపు నుండి శివప్రసాద్‌లను ఎంపిక చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి దేవరకొండ సుజాత తెలిపారు.

చీమకుర్తి: చీమకుర్తి మండలంలోని బండ్లమూడి స్కూలు కాంప్లెక్స్ ఛైర్మన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తాతా లక్ష్మికాంతారావు ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. ఈనెల 5న ఒంగోలులో విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగే ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వర్యులు డోలావీరాంజనేయస్వామి, డిఈఓల చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోనున్నారు. బండ్లమూడి ఉన్నత పాఠశాలలో 2017 ఫిబ్రవరిలో చేరిన కాంతారావు పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేశారు. దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేశారు. పాఠశాలకు గ్రౌండ్ సమస్యను పరిష్కరించడంతోపాటు, ప్లాంటేషన్ కార్యక్రమాలు చేపట్టారు. ప్రతి ఏడాది ట్రిబుల్‌ఐటిలో సీట్లు విద్యార్థులు సాధిస్తున్నారు. నేషనల్ మీన్ మెరిట్ స్కాలర్‌షిప్పును ప్రతి ఏడాది విద్యార్థులు సాధిస్తున్నారు. పాఠశాలలో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు, సరస్వతీ విగ్రహం ఏర్పాటు దాతల ద్వారా సమకూర్చుకున్నారు. జెవివి కార్యకర్తగా జిల్లాలో సైన్స్ ఉద్యమానికి సహకారం అందిస్తున్నారు. స్కూలు కాంపెక్స్ ఛైర్మన్‌గా ఉపాధ్యాయ సమావేశం నిర్వహణలో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు.గతంలో లింగసముద్రం, వివిపాలెం మండలాల ఎంఈఓగా పనిచేసి విశిష్ట సేవలందించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షునిగా పనిచేస్తూ, ఉపాధ్యాయుల సమస్యలపై పనిచేస్తున్నారు. ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకోబోతున్న టిఎల్ కాంతారావును పలువురు అభినందించారు.


టిఎల్ కాంతారావు

రాచర్ల: స్వాతంత్ర సమరయోధులు, కంభం మండలం తురిమెళ్ళ గ్రామ నివాసి బెల్లంకొండ వెంకట రంగయ్య కుమారుడు బెల్లంకొండ రాధాకృష్ణమూర్తి రాచర్ల మండలం, ఆకవీడు గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు హిందీ పండిట్‌గా పని చేస్తున్నారు. హిందీలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే లాగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఈయన నిత్య కృషీవలుడు. విద్య నేర్పటంతోపాటు పర్యావరణ పరిరక్షణ కోసం వివిధ కార్యక్రమాల నిర్వహణకు ముందుంటారు. పాఠశాలల్లో జాతీయ నాయకుల చిత్రపటాలు, విగ్రహాలు తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారు. చెట్లు పెంచడం, ప్రాచీన కాలం నాటి నాణేల సేకరణ, స్టాంపుల సేకరణ అయన హాబీ. ప్రతి విద్యాసంవత్సరం పేద విద్యార్థులకు తన సొంత ఖర్చులతో నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు బహుకరిస్తున్నారు. 1996లో ఉపాధ్యాయుడిగా తన జీవితం ప్రారంభించిన రాధాకృష్ణమూర్తి తాను పనిచేసిన ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయ, విద్యార్థులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ మండల స్థాయిలో పలు ఉత్తమ పురస్కారాలను అందుకున్నారు. గత ఏడాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు రాధాకృష్ణకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికచేసి సన్మానించారు. ఈ సంద్భంగా మండలంలోని అధికారులు, ఉపాద్యాయులు, విద్యార్థులు రాధాకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు.


రాధాకృష్ణమూర్తి

టంగుటూరు: టంగుటూరు మండలంలోని కొనిజేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాధ్యాయులు సిహెచ్ మార్కెండేయులు పిజిటి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. జరుగుమల్లి మండలంలోని నందనవనం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో యస్‌జిటిగా పని చేస్తున్న ఎం.రజని, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఈ మేరకు డిఈఒ కార్యాలయం నుంచి స్థానిక ఎమ్మార్సీ కార్యాలయానికి ఉత్తర్వులు అందాయి. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయిన ఉపాధ్యాయులను ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వి.వెంకట్రావు, నందనవనం ఎంపిపి ప్రదానోపాధ్యాయులు బి.శ్రీనివాసులు అభినందనలు తెలిపారు.


మార్కండేయులు


ఎం. రజని

పెద్దారవీడు: మండలంలోని ఓబులక్కపల్లి ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న పిసి.వెంకటేశ్వర్లు పెద్దారవీడు మండలం నుంచి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 5వ తేది గురువారం ఒంగోలులో జరిగే అవార్డు ప్రదానోత్సవంలో కలెక్టర్ గారిచే ప్రశంసాపత్రం అందుకోనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.కోటేశ్వరరావు, మండల విద్యాశాఖాధికారి-1 పి.శ్రీనివాసులు, మండల విద్యాశాఖాధికారి-2 ఎస్‌విసిహెచ్ సుబ్రహ్మణ్యం, పాఠశాల ఉపాధ్యాయులు అవార్డు గ్రహీత పిసి.వెంకటేశ్వర్లను అభినందించారు. నిజాయితీ, కార్యదక్షత, క్రమశిక్షణకు మారుపేరుగా నిరంతరం విద్యార్థుల ప్రగతికై కషి చేస్తూ విధులు నిర్వహించిన ప్రతిచోట అధికారుల, తల్లిదండ్రుల మన్నలను పొంది పలువురు ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారన్నారు. విధులు నిర్వహించిన ప్రతి పాఠశాలలో పర్యావరణ పరిరక్షణకై మొక్కల పెంపకం, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి నిలిపి పాఠశాల ప్రగతికి మార్గదర్శకులయ్యారని కొనియాడారు.తోకపల్లి పాఠశాల ప్రాంగణంలో వీరు పెంచిన మారేడు మొక్కలు చక్కని ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తున్నాయి. గతంలో సాంఘిక శాస్త్ర వత్యంతర శిక్షణకు, కేరీర్ గైడెన్స్‌కు జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. నూతన పాఠ్యపుస్తకాల తోమ్మిదవ తరగతి చరిత్ర అనువాద రచయితగా ఉన్నారు. ఎన్నికల విధుల్లో మాస్టర్ ట్రైనీగా సమర్థవంతంగా విధులు నిర్వహించారు. విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించడం, విజ్ఞానదాయకంగా తీర్చిదిద్దడంలో ముందుంటారు. కుటుంబ విలువలను, ప్రజాస్వామ్య సూత్రాలను విద్యార్థులకు అందించి ఉత్తమ భావి భారత పౌరులను తయారు చేయాల్సిన బాధ్యతను గుర్తు చేస్తుంటారు. పంతొమ్మిదేళ్ల సర్వీసు మొత్తం పెద్దారవీడు మండలంలో పనిచేయడం విశేషం.


వెంకటేశ్వర్లు

ప్రభుత్వ పాఠశాలల్లో వ్యక్తిత్వ వికాసం

ప్రజాశక్తి-పీసీపల్లి


సంజీవ్

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వారికే వ్యక్తిత్వం వికాసం చెందుతుందని పిసిపల్లి మండల విద్యాశాఖ అధికారి 1 జి సంజీవ్ అన్నారు. నేడు ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలలో కళకళలాడుతున్నాయని ఆయన అన్నారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలలో చేరే వారి సంఖ్య కూడా ఎక్కువగా ఉందన్నారు. గత సంవత్సరం మండల మొత్తం ఎంత 3031 మంది విద్యార్థులు ఉండగా ఈ సంవత్సరం 3275 మంది విద్యార్థులు చేరారు. ప్రధానంగా ఓ మారుమూల ప్రాంతంలో ఉన్న గుంటూరు లింగన్నపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో ఎక్కువ మంది విద్యార్థులు చేరారు . విద్యార్థులు ఎక్కువమంది ఉండటంతో ప్రతి సబ్జెక్టుకు ఒక టీచర్ను నియమించామని స్థానిక ఎంఈఓ జి సంజీవ్ తెలిపారు .గత సంవత్సరం గుంటూరు లింగన్నపాలెంలో 78 మంది విద్యార్థులు ఉండగా ఈ సంవత్సరం 102 మంది చేరినట్లు ఆయన తెలిపారు.

దాతల సహాయం మరువలేనిది

పీసీపల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలల అభివద్ధి కోసం దాతలు సహాయం మరువలేదని కూడా ఆయన అన్నారు. మండలంలోని పెద ఎర్లపాడు పాఠశాలలో పదో తరగతిలో ప్రథమ స్థానం వచ్చిన వారికి ప్రతి సంవత్సరం లింగాలదిన్నె లక్ష్మీ నరసింహ రెడ్డి 10000 రూపాయలు బహుమతిని అందజేసినట్లు తెలిపారు. అదే విధంగా గుంటుపల్లి పాఠశాలకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థి విద్యార్థుల అవసరాల కోసం కొంత నగదు అందజేశారు. నేరేడుపల్లి జడ్పీ హైస్కూల్ కు ఆ పాఠశాల పూర్వ విద్యార్థి చాగం రెడ్డి మాలకొండయ్య ప్రతి సంవత్సరం అందజేస్తున్నారు. పదవ తరగతి చదివే విద్యార్థుల కోసం రైల్వే గార్డు వి చంద్రయ్య లాంటివారు కూడా కుర్చీలు అట్టలు పరీక్ష సామాగ్రి ప్రతి సంవత్సరం వేల రూపాయలు సహాయాన్ని అందజేస్తున్నారు.కస్తూర్బా స్కూలుకి కూడా గ్రామస్తులు రకరకాల వస్తువులను అందజేస్తున్నారు .జనసేన నాయకుడు మాదాసు రమేష్ 41 వేల రూపాయల విలువచేసే ఇన్వర్టర్ ను కూడా అందజేశారు. ఈ విధంగా ప్రభుత్వ పాఠశాలకు గ్రామస్తులు అందిస్తున్న సహకారం మరువలేనిది ప్రభుత్వ పాఠశాలలో చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసానికి మరియు మానసిక ఉల్లాసానికి, పని కొచ్చే విధంగా విశాలమైన ఆట స్థలంలో ఆటలు, కంప్యూటర్లలో శిక్షణ, టైలరింగ్,డ్రాయింగ్ లాంటి కోర్సులలో ఉన్నాయి.

ప్రభుత్వ పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణత

ట్రిబుల్ ఐటీకి 22 మంది ఎంపిక

ప్రజాశక్తి-పీసీపల్లి

మండలంలోని ప్రభుత్వ పాఠశాలన్నింటిలోనూ పదో తరగతి ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండలవిద్యాశాఖ అధికారి-2 ఆర్ శ్రీనివాసులు తెలిపారు. వీటితోపాటు మండల మొత్తం మీద 22 మందికి ట్రిబుల్ ఐటీ సీట్లు వచ్చినట్లు కూడా తెలిపారు. గుంటుపల్లి పెదర్లపాడులో 5 86 మార్కులు వచ్చి కనిగిరి డివిజన్ లోనే ప్రథమ స్థానం వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ విధంగా మండలంలోని 2023బి 24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి ఫలితాల్లో అగ్రస్థానం నిలిచింది .ప్రస్తుతం మండలంలోని అన్ని హైస్కూల్లో ఉపాధ్యాయ పోస్టులు కూడా భర్తీ చేసామని తెలిపారు. ఖాళీగా ఉన్న పోస్టుల్లో పని సర్దుబాటులో భాగంగా, అవసరమైన చోట ఉపాధ్యాయులను పంపించామని ఆయన తెలిపారు. గుంటుపల్లి మురుగుమ్మి ,నేరేడుపల్లి ,పెద అలవలపాడు , పెద్ద ఎర్లపాడు ,పెద్ద చెర్లోపల్లి,లో జడ్పీ హైస్కూల్ ఉన్నాయి. వీటితోపాటు మండల కేంద్రమైన పిసిపల్లెలో కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం ఉంది. పదో తరగతి ఫలితాల కోసం పరీక్షల సమయంలోనే కాకుండా పాఠశాల ప్రారంభం నుండి ప్రధానోపాధ్యాయులు సూచనల తోటి ఉపాధ్యాయులు ఉదయం పూట స్టడీ అవర్స్ ను ఏర్పాటుచేస్తారు .సాయంత్రం పూట కూడా బడి వదిలిన తర్వాత మరో గంట పాటు స్టడీ అవర్స్ ఏర్పాటు చేస్తారు. వీటితోపాటు సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థుల కోసం అదనంగా రెమిడీయల్ టీచింగ్ ను ఏర్పాటు చేశారు. ఫలితాల్లో అగ్రస్థానం వచ్చేందుకు ఉపాధ్యాయులు తీవ్రంగా కృషి చేశారు.


శ్రీనివాసులు

ఉత్తమ ఉపాధ్యాయురాలిగా సుజాత

ప్రజాశక్తి-పొదిలి



పొదిలి మండలంలో పనిచేసి ప్రస్తుతం కెకెమిట్ల మండలం సిద్దవరంలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న సుజాత జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికయ్యారు. ఈమె పొదిలి మండలం కుంచేపల్లి, తుమ్మగుంట పాఠశాలలో, పొదిలి బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి సైన్స్ ప్రాజెక్ట్ ప్రదర్శనలు ఉత్తమ ఉపాధ్యాయులుగా బహుమతి సాధించారు. ప్రస్తుతం కొనకనమిట్ల మండలం సిద్దవరం ఏపి పాఠశాలలో ఉపాధ్యాయరాలుగా పనిచేస్తున్న కందుల సుజాత నేడు ఒంగోలులో జరిగే గురుపూజోత్సవ సభలో ఉత్తమ అవార్డు గ్రహీతగా తీసుకోనున్నారు.

పాఠశాలలకు ప్రహరీలేవి..?

ప్రజాశక్తి-కొండపి


రోడ్డు పక్కనే ప్రహరీ లేని తాటాకులపాలెం స్కూల్

ప్రభుత్వ పాఠశాలలు ప్రమాదకరంగా ఉన్నాయి. సగం పాఠశాలలకు ప్రహరీలు లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రహరీలు లేకపోవడంతో ఆర్అండ్‌బి రోడ్ల పక్కనే ఉన్న పాఠశాలల విద్యార్థులు ప్రమాదాలకు దగ్గరగా ఉన్నారు. పాఠశాలలో ప్రహరీలు లేకపోవడంతో తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని పాఠశాలలకు ప్రహరీలు ఉన్నా రోడ్డు పక్కనే పాఠశాలలు ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆయా గ్రామాల ప్రజలు భయపడుతున్నారు.

మండలంలో 33 ప్రాథమిక, 4 ప్రాథమికోన్నత, 7 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటిలో దాదాపు కొన్ని పాఠశాలలకు ప్రహరీలు లేవు. దీంతో విద్యార్థులు పాఠశాల నుంచి ఖాళీ సమయంలో పొరపాటున బయటకు వస్తే రోడ్డు మీద వాహనాలు తగిలి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఉపాద్యాయులు సైతం హడలి పోతున్నారు. కొండపి పంచాయతీలోని కట్టావారిపాలెం పాఠశాలకు కూడా ప్రహరీ లేక పోవడంతో ఆ పాఠశాలకు 100 అడుగుల దూరంలో చెరువు, 50 అడుగుల దూరంలో శ్మశానం ఉంది. ఆ పాఠశాలకు చుట్టూ ప్రహరీ లేకపోవడంతో అక్కడ ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే తాటాకుల పాలెం ఎస్సీ కాలనీలో ఆర్అండ్‌బీ రోడ్డు పక్కన ఎలిమెంటరీ స్కూల్‌తో పాటు అంగన్‌వాడీ కేంద్రం ఉంది. రెండు ఒకే స్థలంలో రెండు గదుల్లో నడుస్తున్నాయి. భోజనాలు సమయంలో బోరింగ్ వద్దకు ప్లేట్లు శుభ్రం చేసుకోవడానికి వెళ్లి పొరపాటున రోడ్డు మీదకు వెళ్తే ఏమౌతుందోనని ఉపాధ్యాయులు భయపడుతున్నారు. పెట్లూరులోని ఎస్సీ కాలనీ ఉన్న పాఠశాలకు సైతం ప్రహరీ లేదు. అదే విధంగా కె.ఉప్పలపాడులో ఎస్సీ కాలని ఆనుకుని రోడ్డు పక్కనే ఉన్న ఎలిమెంటరీ పాఠశాలకు ఏళ్ల తరబడి ప్రహరీ లేదు.

ఆకతాయిలతో ఇబ్బంది

పెదకండ్లగుంట గ్రామంలో, పెట్లూరు గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్స్‌కు ప్రహరీలు లేక పోవడంతో రాత్రిపూట ఆకతాయిలు వచ్చి హైస్కూల్‌లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు.

ఉపాధ్యాయ దినోత్సవం..ప్రాముఖ్యత..

గురు బ్రహ్మ గురు విష్ణు గురు దేవో మహేశ్వరహా.. గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురవే నమ:

– అనునది ఆర్యోక్తి కానీ సమాజాభివద్ధికి ఉపాధ్యాయుడు ముఖ్యులని ఇందులోని అంతరార్ధం....

పూర్వకాలము నుండి పరిశీలించిన యెడల గురువు వద్ద విద్యనభ్యసించుచు వారి సలహాలు సూచనలు పొంది ఆచరించిన వారి జీవితములో అభివద్ధిలోకి రాగలిగారు.



రాజ గురువులు మత గురువులు వివిధ కళారంగాలు నేర్పే గురువులు, పాఠశాలలలోని గురువులు ఎవరైనా సమాజ వికాసానికి దోహదపడ్డారు. గురువు అనే శబ్దం గురి అనే శబ్దము నుండి ఉద్భవించింది. గురి అంటే లక్ష్యసాధనకు మూల బిందువు.

భారతదేశంలో పూర్వము హర్ష చక్రవర్తి నలంద విశ్వవిద్యాలయము స్థాపించి, పదివేల మంది విద్యార్థులకు భోజన వసతి కల్పించి విద్యాభివద్ధికి తోడ్పడ్డారు. రవీంద్రనాథ్ ఠాకూర్ శాంతినికేతనం స్థాపించి ఎంతోమంది దేశ, విదేశా విద్యార్థులను తీర్చిదిద్దారు. ఆ మహనీయుడే మన జాతీయ గీతం రూపకల్పన కర్త. కొందరు గురువుల సలహాలతో స్వయంకషితో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖులు ఉన్నారు. సర్వేపల్లి రాధాకష్ణయ్య గురువుల సలహాలతో పాటు స్వయంకషితో ఉపాధ్యాయ వత్తి నుంచి సువిశాల భారతదేశాన్ని పాలించారు. వారి జన్మదిన ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. స్టాలిన్ (రష్యా) లాంటి ప్రముఖులు మన్నలను పొందారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ప్రభుత్వ సహాయంతో విద్యనభ్యసించి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఇంజనీరుగా ఎదిగారు. అనేక ఇనుము ఉక్కు కర్మాగారాలు అనేక రిజర్వాయర్ల నిర్మాణానికి ముఖ్య కారకులయ్యారు. సర్ వి రామన్ 11వ సంవత్సరాలకి హై స్కూల్ విద్య పూర్తి చేసిన ఘనుడు. సైన్స్ లో ప్రజ్ఞావంతుడు అయి సంగీత పరికరాలపై అనేక పరిశోధనలు చేశాడు. పరిశోధనల కేంద్రం స్థాపించి విద్యాభివద్ధికి సమాజాభివద్ధికి తోడ్పడ్డారు. శ్రీనివాస అయ్యంగారు రామానుజన్ గణితములో లెక్కకు మించిన చిక్కుల సమస్యలను అవలీలగా పరిష్కరించి భారత కీర్తి పతాకాప పతాకాన్ని అంతర్జాతీయ స్థాయిలో సమున్నతంగా ఎగరవేసిన విలక్షణ గణిత మేధావి అబ్దుల్ కలాం తన జీవితంలో ఎక్కువ సమయం విద్యార్జనాకే కేటాయించి, ప్రముఖ శాస్త్రవేత్తగా ఎదుగుటమే కాకుండా భారతదేశాన్ని అత్యున్నత పదవి రాష్ట్రపతిగా పనిచేశారు. ఇలా అనేకమంది ప్రముఖులు ఉపాధ్యాయుల ప్రేరణతో, సలహాలతో, సూచనలతో, స్వయంకషితో ఎదిగి ఉన్నత స్థితికి చేరిన వారు ఎందరో వున్నారు.

ఉపాధ్యాయునికి నిరంతరం తర్కించే లక్షణం, అధ్యయనం, అన్వేషణ ముఖ్యమైనవి. ఉపాధ్యాయుడు అభివద్ధి నిరోధికుడైతే,వినాశకర విధానాలకు విద్యార్థులు బలైతారు. శాస్త్రీయ దక్పథం, విప్లవ భావాలు కలిగిన ఉపాధ్యాయుడు భావి పౌరుల ప్రగతి శీలాభావాలు, దేశభక్తిని పెంచుకోవడానికి ఉపయోగపడతాడు. శతాబ్దాల నుంచి సాధించుకున్న అనుభవాలు విజ్ఞానం, సాంప్రదాయాలను, కళా సాహిత్యాలను తరువాతి తరానికి అందించే వారధి ఉపాధ్యాయుడు ఉపాధ్యాయుడు విద్యార్థులను స్నేహభావంతో చూస్తూ వారి అభిలాషలకు అనుగుణంగా వారిని ఆయా రంగాలలో ఉన్నత స్థితికి రావడానికి ప్రోత్సహించాలి. తల్లిదండ్రుల బాధ్యత ఎంతో ముఖ్యమైనది. తల్లిదండ్రులకు కూడా ఉపాధ్యాయుడు వారి గురుతల బాధ్యతలను తెలియజేయాలి. విద్యార్థుల ఆసక్తి ఏయే రంగాలలో ఉందో, దానికి అనుగుణంగా ప్రోత్సహించుటకు తల్లిదండ్రులను ప్రేరేపించాలి. విద్యార్థులు –ఉపాధ్యాయులు – తల్లిదండ్రులలో ముఖ్యపాత్ర ఉపాధ్యాయులది. ఉపాధ్యాయులు ఓర్పుతో నేర్పుగా విద్య బోధించాలి. ఉపాధ్యాయుడు పాఠ్యాంశాలతో పాటు సమకాలీన పరిస్థితులను వివరించాలి. విద్యార్థులలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించాలి. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులను చేర్పించేలా ఉపాధ్యాయులు కషి చేయాలి. తల్లిదండ్రులను ప్రోత్సహించి వారి పిల్లల ప్రభుత్వ బడులు చేరేలా వారికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. విద్యార్థులకు చిన్ననాటి నుంచి పత్రికా పట్టణం అలవాటు చేయాల్సిన అవసరం, విద్యార్థులు నిర్భయంగా మాట్లాడడానికి తరగత గదుల నుంచే నేర్పించాలి. తల్లిదండ్రులు కూడా తమ బిడ్డల ఆర్థిక ఉన్నత స్థితిని గురించి ఎక్కువ ఆలోచించక విజ్ఞాన అభివద్ధికి ప్రోత్సహించాలి. మారుతున్న కాలమాన పరిస్థితులను బట్టి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుటకు ఉపాధ్యాయులు తగిన సలహాలు ఇవ్వాలి. శిష్యులు ఎంతో ఉన్నత స్థితికి చేరితే ముందుగా గర్వపడేది ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయుడు కర్పూరం లాంటివాడు. కర్పూరం తను వెలుగును ప్రసరిస్తూ కరిగిపోతూ ఉంటుంది. అలాగే ఉపాధ్యాయుడు సమాజానికి విద్య బోధిస్తూ తాను కరిగిపోతూ ఉంటాడు. ఉపాధ్యాయునిది " ఊపిరిని" అమ్ముకునే వత్తి అందువలన తల్లిదండ్రుల ఉపాధ్యాయులను గౌరవించాలి. సమాజాన్ని తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయునిది. వారి ఆర్థిక పరిస్థితులను ప్రభుత్వం వారు మెరుగుపరచాలి.

నిమ్మరాజు నాగేశ్వరరావు,
విశ్రాంత ఉపాధ్యాయులు, అద్దంకి

తరగతి గది శిల్పి



లేత మనసులను
బడిలోనికి ఆహ్వానించు.
మమకారం వారిపై
చూపించు..
పలక బలపంతో విద్య
ప్రారంభించు..
అమ్మలోని 'అ' అక్షరముతో
ఆరంభించు.
నుడికారం వారికి అలవరుచు.
అభినయ గేయాలతో అలరించు.
పఠనము పై ఆసక్తిని కలిగించు.
నాలుగు గోడల నడుమ జీవించు.
నీతి– నిబద్ధత ఆచరిస్తూ నేర్పించు.
గది గోడలతో పాఠాలు చెప్పించు.
గుణ గణములు నీలో జొప్పించు.
నిత్య విద్యార్థి గా నీతో నడుచు.
విశ్వమంతా నీ ముందు
ఉంచు.
భావి భవితను నీ కనులకు
చూపించు.
బాధ్యతతో ప్రవర్తించుట నేర్పించు.
లక్ష్య సాధన బీజాలు నీలో నాటించు.
నిత్య సహకారము నీకు అందించు.
ఉన్నత స్థానమున నిన్ను నిలిపి
ఉంచు.
నవ సమాజ నిర్మాణ కర్తగా కీర్తి
గడించు.
ఉపాధ్యాయ వత్తిలో జీవించు
భావి భారత పౌరులను
సమాజమునకు
అందించు
సమాజమా! ఉపాధ్యాయులను
గుర్తించు.
తరగతి గది శిల్పికి నమస్కతులు
జోడించు.

- మీనుగ సునీత,
హిందీ ఉపాధ్యాయురాలు,
మండల పరిషత్ ప్రాథమిక
ఉన్నత పాఠశాల, కంభాలపాడు,
పాదిలి మండలం

మంత్రి స్వామి చొరవతో

గిరిజన విద్యార్థుల వద్దకే బడి..

ఇదీ సుందర్ నగర్ పాఠశాల పరిస్థితి



ప్రజాశక్తి-శింగరాయకొండ

నాటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పాఠశాలల విలీనం పేరుతో శింగరాయకొండ లోని సుందర్ నగర్ లో ఉన్న ఎయిడెడ్ పాఠశాలను మూత వేయించడం జరిగింది. అక్కడ బడికి వెళు తున్న గిరిజన లూ సుమారు 45 మంది విద్యార్థినీ బడికి దూరమైపోయారు. ఈ విషయం తెలుసుకున్న శాసనసభ్యులుగా ఉన్న డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అప్పుడు ఆ కాలనీకి వచ్చి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పాఠశాలలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే గిరిజన విద్యార్థులు కోసం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తక్షణం అక్కడ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆ తర్వాత శాసనసభ్యుల నుంచి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే దాతల సహకారంతో సొంత నిధులతో పాటు పాఠశాలకు స్థలం కొనుగోలు చేసి ఇద్దరు ఉపాధ్యాయులు నియమించి 33 మంది విద్యార్థులు వచ్చే విధంగా పాఠశాలకు కషి చేశారు. గిరిజన విద్యార్థులు పాఠశాల లేక బడికి దూరమైన నేపథ్యంలో అక్కడ ఉన్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు మొత్తం పాఠశాల ఏర్పాటు చేసినందుకు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. గత నెల ఒకటో తేదీన ప్రత్యేకంగా సుందర్ నగర్ పాఠశాలకు వచ్చి అక్కడ విద్యార్థులతో మాట్లాడారు. ఇప్పటివరకు 33 మంది విద్యార్థులు ఎక్కడికి వెళ్లి చదువుకుంటున్నారని మంత్రి ఆరా తీశారు. ఆ విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల లేక చాలా ఇబ్బందులు పడ్డామని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామికి వివరించారు. అక్కడ మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేసి 33 మంది విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ఇచ్చి నందుకు ఆ కాలనీవాసులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.